KR TV

మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...

WE ARE HIRING!
+91 928 104 1008
Content Writers
District Reporters
Mandal Reporters
Advertising Executives
Constituency Reporters
Male & Female Reporters
APPLY NOW
Email Your Resume To:
krtv.md@gmail.com

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :128 | బుధవారం 09 ఏప్రిల్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

# సీఎం రేవంత్‌కు ఎంపీ ఈటల సవాల్


2 లో

బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా పూర్తి చేయలేదని.. దమ్ముంటే హామీల అమలుపై సీఎం రేవంత్ రెడ్డి చర్చకు రావాలని సవాల్ విసిరారు. అబిడ్స్, ఎల్బీనగర్.. ఎక్కడైనా చర్చకు తాను సిద్ధమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన వినాశనం వలన కేసీఆర్ పతనానికి 9 ఏళ్లు పడితే, రేవంత్ పతనానికి 9 నెలలే పట్టిందని తెలిపారు.

# జీరో శాతానికి పడిపోయిన జీఎస్టీ వృద్ధిరేటు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ఫైర్


2 లో

జీఎస్టీ వృద్ధిరేటు జీరో శాతానికి పడిపోవడంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2025 మార్చి నెల అధికారిక గణాంకాలను పరిశీలిస్తే భట్టి విక్రమార్క వాదనలు పూర్తిగా అవాస్తవమని తేలిపోయింది. మా సలహాలు, హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇంత తక్కువ జీఎస్టీ వృద్ధి ఇప్పటి వరకు ఎప్పుడూ నమోదు కాలేదు అని హరీశ్‌రావు తెలిపారు.

# దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసు.. ఆ ఐదుగురికి ఉరి శిక్ష ఖరారు


2 లో

# ఒకరు చెప్పులు మోస్తే.. ఇంకొకరు బ్యాగులను మోస్తున్నారు



- రాష్ట్రంలో భారీ భూ కుంభకోణం త్వరలో బహిర్గతం
- బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు భారీ ఏర్పాట్లు - ఎల్కతుర్తిలో ఏప్రిల్ 27న బహిరంగ సభ
- హెచ్‌సీయూ భూముల వెనుక వేల ఎకరాల కుంభకోణం -బీజేపీ ఎంపీపై ఆరోపణలు
- జంతువుల వ్యధకు కారణమైన వారిపై కచ్చితంగా కేసులు పెట్టాల్సిందే
- రేవంత్ రెడ్డికి కాంగ్రెస్, బీజేపీ ఉమ్మడి మద్దతు - కేటీఆర్ ఆరోపణ
- బహిరంగ సభకు అనుమతి లేకపోతే కోర్టుకెళ్తాం - కేటీఆర్ హెచ్చరిక

‘25 ఏళ్లు పూర్తి చేసుకున్న రెండవ తెలుగు ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్. అందుకే భారీ ఎత్తున బహిరంగ సభ ఏర్పాటు చేశాం. బీఆర్ఎస్ పార్టీ చరిత్రలో ఇది అతిపెద్ద బహిరంగ సభ అవుతుంది. ఈ సారి డిజిటల్ మెంబర్షిప్ ప్రవేశపెడుతున్నాం. అన్ని జిల్లా కార్యాలయాల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తాం. సిల్వర్ జూబ్లీ సందర్భంగా నెలకో కార్యక్రమం జిల్లాల్లో నిర్వహిస్తాం.

అమెరికా దుందుడుకు నిర్ణయాల వల్ల స్టాక్ మార్కెట్లో లక్షల కోట్లు నష్టపోయారు. మోదీ ప్రభుత్వం దీనిపై ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. ఇంత జరుగుతున్నా మౌనం ఎందుకు?. తర్వాత దెబ్బ తెలంగాణపై పడబోతుంది. తెలంగాణ నుంచి పెద్ద ఎత్తున ఫార్మా ఎగుమతులు ఉంటాయి. వాటిపై ఎఫెక్ట్ ఉండబోతుంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.

రాష్ట్రంలో నెగటివ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. రాష్ట్రంలో జరుగుతున్న ఆందోళనలు BRS పార్టీ మొదలుపెట్టినవి కాదు. లగచర్ల,మూసీ పునరుజ్జీవనం, హెచ్‌సీయూ విషయంలో బాధితులే మా వద్దకు వచ్చారు. ఏఐ వీడియోలు అంటూ ప్రతిపక్షంపై కేసులు పెడుతున్నారు. ప్రభుత్వ సంస్థ నెహ్రూ జూలాజికల్ పార్క్ నివేదికలోనే అక్కడ జింకలు, నెమళ్లు ఉన్నాయని చెప్పింది.

జంతువుల వ్యధకు కారణమైన వారిపై కచ్చితంగా కేసులు పెట్టాల్సిందే. రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతిలో ఉంది. ఒకరు ఢిల్లీ నేతల చెప్పులు మోస్తే.. ఇంకొకరు ఢిల్లీకి బ్యాగులు మోస్తారు.

2 లో

# విద్యారంగ పునర్నిర్మాణానికి మొదటి అడుగు

తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ పునర్నిర్మాణం వైపు ప్రజా ప్రభుత్వం బలమైన అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా ట్వీట్టర్ వేదికగా ఒక ముఖ్యమైన ప్రకటన చేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి మార్గదర్శకాలు విడుదల చేసినట్టు తెలిపారు. ఈ ప్రక్రియను 15 సంవత్సరాల పాటు నిర్వహించకపోవడం నిజంగా షాకింగ్ అని వ్యాఖ్యానించారు.



గత ప్రభుత్వ పాలనలో విద్య రంగం పట్ల చూపిన నిర్లక్ష్యం పేద బిడ్డల భవిష్యత్‌ను దెబ్బతీసిందని సీఎం విమర్శించారు. ఇది క్షమించలేని నేరమని ఆయన పేర్కొన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించడంలో ప్రభుత్వం విఫలమైన తీరు రాష్ట్రం అభివృద్ధికి అడ్డు త్రాసిందని చెప్పారు. ఈ మేరకు జరిగిన పొరపాట్లను గుర్తిస్తూ, సరిచేస్తూ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్యా వ్యవస్థలో గల ఖాళీలను నింపుతూ, నాణ్యతగల బోధనకు అవసరమైన మానవ వనరులను సమకూర్చే దిశగా ఈ చర్యలు ఎంతో కీలకమని వ్యాఖ్యానించారు.

ఈ పోస్టుల భర్తీతో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు కొత్త ఊపిరి లభించనుంది. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం అందించేందుకు ఇది కీలక దశగా మారనుంది. ముఖ్యంగా పేద కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థులకు ఇది ఒక రకం న్యాయం కూడా.

విద్యా రంగాన్ని బలోపేతం చేయడమే రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి మించిన దారి అంటూ, ముఖ్యమంత్రి పేర్కొంటూ ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# అనుముల ఇంటెలిజెన్స్‌తో రాష్ట్రానికి ప్రమాదం : ఎమ్మెల్సీ కవిత


2 లో

ఏఐ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదని, అనుముల ఇంటెలిజెన్స్ అని, ఈ అనుముల ఇంటెలిజెన్స్‌తో రాష్ట్రానికి ప్రమాదమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటుకై కవిత మంగళవారం ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో చాలా ప్రమాదముందని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని, వాస్తవానికి అనుముల ఇంటెలిజెన్స్‌తోనే రాష్ట్రానికి ప్రమాదమని వ్యాఖ్యానించారు.

# కేటీఆర్ జైలుకు వెళ్లకుండా కాపాడుతోంది రేవంతే :బండి సంజయ్


2 లో

# చెప్పుకోవడానికి ఏమీ లేని వారు కాంగ్రెస్ పై దుష్ప్రచారం.. బీజేపీపై ఖర్గే సెటైర్

గుజరాత్ అహ్మదాబాద్ వేదికగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఇవాళ జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో నేతలను ఉద్దేశించి పార్టీ చీఫ్ ఖర్గే ప్రసగించారు. ఈ సందర్భంగా బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రజాసమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే అధికార బీజేపీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని ధ్వజమెత్తారు. మత మత విభజన సృష్టిస్తూ ప్రజాసమస్యల నుంచి దృష్టి మళ్ళిస్తున్నారన్నారు.


2 లో

## నేటి మాట

“నువ్వు ఎవరు అనే దానికంటే.. నువ్వు ఎలా ప్రవర్తిస్తున్నావో అదే నీ గొప్పదనం.”



: రజనీ కాంత్

# కురిడి గ్రామాన్ని మోడల్ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

## పవన్‌కల్యాణ్

కేరళ తరహాలో అరకు ప్రాంతాన్ని హోంటూరిజం పేరిట అభివృద్ధి చేస్తామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండోరోజు ఆయన పర్యటన కొనసాగింది. డుంబ్రిగుడ మండలం కురిడిలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామికి పవన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గిరిజనుల కోరిక మేరకు గ్రామాన్ని ఆయన సందర్శించారు.


2 లో

# పీ-4 అమలుకు రాష్ట్రస్థాయి సొసైటీ ఏర్పాటు

## సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ-4 కార్యక్రమాన్ని విస్తృతం చేసేందుకు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. సీఎం ఛైర్మన్‌గా రాష్ట్రస్థాయి సొసైటీ ఏర్పాటుకు చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. జీరో పావర్టీ, పీ-4పై నిర్వహించిన సమీక్షలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మార్గదర్శులను కలెక్టర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు గుర్తించేలా వ్యవస్థను రూపొందించనున్నట్లు సీఎం తెలిపారు.


2 లో

# అనుముల ఇంటెలిజెన్స్‌తో రాష్ట్రానికి ప్రమాదం : ఎమ్మెల్సీ కవిత

ఏఐ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదని, అనుముల ఇంటెలిజెన్స్ అని, ఈ అనుముల ఇంటెలిజెన్స్‌తో రాష్ట్రానికి ప్రమాదమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటుకై కవిత మంగళవారం ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో చాలా ప్రమాదముందని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని, వాస్తవానికి అనుముల ఇంటెలిజెన్స్‌తోనే రాష్ట్రానికి ప్రమాదమని వ్యాఖ్యానించారు.

అనుముల ఇంటెలిజెన్స్ రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోందని కవిత అన్నారు. అనుముల ఇంటెలిజెన్స్ పక్కకు జరిగితే తప్ప రాష్ట్రం బాగుపడే పరిస్థితి కనిపించడం లేదని చెప్పారు. ప్రజలను మోసం చేయడమే అనుముల ఇంటెలిజెన్స్ పని అని విమర్శించారు. అనుముల ఇంటెలిజెన్స్‌ను వాడి కులగణనను తప్పుదోవ పట్టించారని, బీసీకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. సర్వే వివరాలను అసెంబ్లీలో పెట్టకుండా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగించి అధ్యయనం చేసిన తర్వాత రిజర్వేషన్ ఇస్తారట అని ఎద్దేవా చేశారు.
బీఆర్ఎస్ హయాంలో సమగ్ర కుటుంబ సర్వే వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టామని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ ధైర్యం ఎందుకు లేదని కవిత ప్రశ్నించారు. 2011లో యూపీఏ హయాంలో దేశంలో కులగణన చేసినా ఇప్పటికీ ఆ వివరాలు వెల్లడించలేదని అన్నారు. ఆ వివరాలను వెల్లడించేలా కేంద్రంపై ఒత్తిడి చేయాలని, అందుకు తాము కూడా కలిసి వస్తామని చెప్పారు. అదేవిధంగా కాంగ్రెస్ నేతలలాగా తాము ఢిల్లీలో దొంగ దీక్షలు చేయబోమని, అవసరమైతే ఢిల్లీకి వెళ్లి నిరవధికంగా దీక్షకు కూర్చుంటామని అన్నారు.

చట్టసభలు బిల్లులను ఆమోదించి నాలుగు వారాలైందని, ప్రస్తుతం ఆ బిల్లుల స్థితి ఏమిటో ప్రభుత్వం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ఆ బిల్లులు గవర్నర్ వద్దనే పెండింగ్‌లో ఉన్నాయా.. లేదంటే రాష్ట్రపతికి పంపించారా..? అని నిలదీశారు. బిల్లుల ఆమోదం తర్వాత అన్ని పార్టీలను ప్రధాని వద్దకు తీసుకెళ్తామని సీఎం అన్నారని, కానీ ఇప్పటివరకు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లలేదని అరోపించారు. బీజేపీతో రేవంత్‌రెడ్డికి లాలూచీ ఉన్నదని, బీజేపీని కాపాడటం కోసమే కాంగ్రెస్ పార్టీ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లడం లేదని ఆరోపణలు చేశారు.

అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లడానికి బదులు కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో తుఫేల్ ధర్నా చేశారని, ఆ ధర్నాకు రాహుల్ గాంధీ వస్తారని ఊదరగొట్టారని, కానీ చివరికి ఆయన రాలేదని కవిత చెప్పారు. ఢిల్లీలో కూడా ముఖ్యమంత్రి తెలుగులో మాట్లాడారని, ఢిల్లీ పెద్దలపై ఒత్తిడి తేవాలంటే వాళ్లకు అర్థమయ్యే భాషలో చెప్పాలని అన్నారు. రేవంత్ సర్కారుకు చిత్తశుద్ధి ఉంటే కులగణన నివేదికను అసెంబ్లీలో పెట్టాలని,
ఏప్రిల్ 11లోగా పూలే విగ్రహం ఏర్పాటుపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.
దేశంలో తరతరాలుగా వెనుకబడ్డ జాతులకు న్యాయం జరగాలని కాంక్షించిన వ్యక్తి పూలే అని, ఆయన తనకు గురువని అంబేద్కర్ చెప్పారని గుర్తుచేశారు. మహిళల కోసం పాఠశాలలను ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి పూలే అని, కులవివక్షకు వ్యతిరేకంగా అవిశ్రాంతంగా పోరాటం చేశారని, అసెంబ్లీలో పూలే విగ్రహం పెడితే సమాజం స్ఫూర్తి పొందుతుందని కవిత అన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా విగ్రహం కోసం పోరాటం చేస్తామని, ధైర్యంగా ముందుకే వెళ్తాము తప్ప, వెనక్కి వెళ్లే ప్రసక్తే లేదన్నారు.
ఏప్రిల్ 11న పూలే విగ్రహంపై ప్రభుత్వం ప్రకటన చేయాలని అన్నారు. రిజర్వేషన్ల పెంపునకు మూడు వేర్వేరు బిల్లులు పెట్టాలని డిమాండ్ చేసి సాధించామని, ఇది తెలంగాణ జాగృతి, యూపీఎఫ్, బీఆర్ఎస్ పార్టీ విజయమని చెప్పారు.

# కేటీఆర్ జైలుకు వెళ్లకుండా కాపాడుతోంది రేవంతే: బండి సంజయ్

భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జైలుకు వెళ్లకుండా కాపాడుతోంది సీఎం రేవంత్‌రెడ్డేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. ఈ మేరకు బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. “నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)పై చెన్నైలో జరిగిన సమావేశానికి కేటీఆర్, రేవంత్ రెడ్డి కలిసే వెళ్లారు. హైదరాబాద్‌లో త్వరలో జరగబోయే సమావేశానికీ ఇద్దరూ కలిసే ప్లాన్ చేస్తున్నారు. ఆ ఇద్దరూ కలిసే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్, భారాస ఎంపీలతో ఓటు వేయించారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఇద్దరూ కలిసే మజ్లిస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు సిద్ధమయ్యారు.
.
పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రేవంత్‌ను కాపాడేందుకే కేటీఆర్ భారాస అభ్యర్థిని బరిలోకి దించలేదు. తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పినా కేటీఆర్ బుద్ధి మారలేదు. కేటీఆర్, రేవంత్ ఏకమై భాజపాను దెబ్బతీసేందుకు మళ్లీ కుట్రలు చేస్తున్నారు. హెచ్‌సీయూ భూములపై సీబీఐ విచారణకు సిద్ధమా? భూదందా, అవినీతిపరులపై ఉక్కుపాదం మోపే మోదీ సర్కార్ కేంద్రంలో ఉంది” అని బండి సంజయ్ పేర్కొన్నారు.

# ఒకరు చెప్పులు మోస్తే.. ఇంకొకరు బ్యాగులను మోస్తున్నారు

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మరో రెండు రోజుల్లో రాష్ట్రంలో జరుగుతున్న భారీ భూ కుంభకోణాన్ని బయటపెట్టనున్నట్లు తెలిపారు.
వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరిగే పార్టీ రజతోత్సవ సభ కోసం బీఆర్ఎస్ ఏర్పాట్లు ముమ్మరం చేసింది. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాలు మేరకు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు సమావేశాలు ఏర్పాటు చేసుకుని జన సమీకరణ ప్రయత్నాలు వేగవంతం చేస్తున్నారు.
ఈ తరుణంలో కేటీఆర్ బీఆర్ఎస్ రజతోత్సవ సభ,హెచ్‌సీయూ భూముల వ్యవహారంతో పాటు రాష్ట్ర రాజకీయాలపై మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు.
‘25 ఏళ్లు పూర్తి చేసుకున్న రెండవ తెలుగు ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్. అందుకే భారీ ఎత్తున బహిరంగ సభ ఏర్పాటు చేశాం. బీఆర్ఎస్ పార్టీ చరిత్రలో ఇది అతిపెద్ద బహిరంగ సభ అవుతుంది. ఈ సారి డిజిటల్ మెంబర్షిప్ ప్రవేశపెడుతున్నాం. అన్ని జిల్లా కార్యాలయాల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తాం. సిల్వర్ జూబ్లీ సందర్భంగా నెలకో కార్యక్రమం జిల్లాల్లో నిర్వహిస్తాం.అమెరికా దుందుడుకు నిర్ణయాల వల్ల స్టాక్ మార్కెట్లో లక్షల కోట్లు నష్టపోయారు.
మోదీ ప్రభుత్వం దీనిపై ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. ఇంత జరుగుతున్నా మౌనం ఎందుకు?. తర్వాత దెబ్బ తెలంగాణపై పడబోతుంది. తెలంగాణ నుంచి పెద్ద ఎత్తున ఫార్మా ఎగుమతులు ఉంటాయి. వాటిపై ఎఫెక్ట్ ఉండబోతుంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.
రాష్ట్రంలో నెగటివ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. రాష్ట్రంలో జరుగుతున్న ఆందోళనలు %దీ=నా% పార్టీ మొదలుపెట్టినవి కాదు. లగచర్ల,మూసీ పునరుజ్జీవనం, హెచ్‌సీయూ విషయంలో బాధితులే మా వద్దకు వచ్చారు. ఏఐ వీడియోలు అంటూ ప్రతిపక్షంపై కేసులు పెడుతున్నారు. ప్రభుత్వ సంస్థ నెహ్రూ జూలాజికల్ పార్క్ నివేదికలోనే అక్కడ జింకలు, నెమళ్లు ఉన్నాయని చెప్పింది.
జంతువుల వ్యధకు కారణమైన వారిపై కచ్చితంగా కేసులు పెట్టాల్సిందే. రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతిలో ఉంది. ఒకరు ఢిల్లీ నేతల చెప్పులు మోస్తే.. ఇంకొకరు ఢిల్లీకి బ్యాగులు మోస్తారు. బహిరంగ సభకు అనుమతి ఇవ్వకపోతే కోర్టుకు వెళతాం. హెచ్సియూ విషయంలో ప్రభుత్వం న్యాయస్థానాలను కూడా తప్పుదోవ పట్టించింది. సంజయ్ దత్, సల్మాన్ ఖాన్, సైఫ్ ఆలీ ఖాన్ లాంటి వాళ్లు జింకలను చంపితే జైలుకు వెళ్లారు. మరి ఇక్కడ జింకలను చంపిన వారిపై కేసులు పెట్టారా?
ఒకటి రెండు రోజుల్లో రాష్ట్రంలో జరుగుతున్న భారీ భూ కుంభకోణాన్ని బయటపెడతా. హెచ్‌సీయూలో 400 ఎకరాలు కాదు దాని వెనకాల వేల ఎకరాల భూముల వ్యవహారం ఉంది. ఈ కుంభకోణంలో ఓ బీజేపీ ఎంపీ కూడా ఉన్నారు. అన్ని ప్రజలకు వివరిస్తా. కాంగ్రెస్, బీజేపీలకు ఉమ్మడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.రేవంత్ రెడ్డిని కాపాడుతుంది బండి సంజయ్’ అని వ్యాఖ్యానించారు.

# చెప్పుకోవడానికి ఏమీ లేని వారు కాంగ్రెస్ పై దుష్ప్రచారం.. బీజేపీపై ఖర్గే సెటైర్

మొదటి పేజీ తరువాయి

అనేక మంది జాతీయ నాయకులకు సంబంధించి దేశంలో కుట్ర జరుగుతోందని జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఒకరినొకరు వ్యతిరేకించారని చూపించడానికి ప్రణాళికబద్ధంగా కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. నెహ్రూకు పటేల్ పట్ల అపారమైన గౌరవం ఉండేదని ఏదైనా సలహా తీసుకోవలసి వస్తే నెహ్రూ స్వయంగా పటేల్ ఇంటికి వెళ్ళేవారు. పటేల్ సౌలభ్యం కోసం సీడబ్ల్యూసీ సమావేశాలు ఆయన నివాసంలో జరిగేవని గుర్తు చేశారు. రేపు ఏఐసీసీ విస్తృత స్థాయి సమావేశం జరగనుంది.
ఆర్ఎస్ఎస్ పై..
140 సంవత్సరాలుగా దేశానికి సేవ చేసి పోరాడిన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక వాతావరణం సృష్టిస్తున్నారని తమ విజయాలుగా చూపించడానికి ఏమీ లేని వ్యక్తులు స్వాతంత్ర్య పోరాటంలో ఎలాంటి పాత్ర లేనటువంటి వారు ఈ పని చేస్తున్నారని ఖర్గే ధ్వజమెత్తారు. పటేల్ ఆర్ఎస్ఎస్ కు వ్యతిరేకం అని ఆ సంస్థను ఆయన నిషేధించారని గుర్తు చేశారు. కానీ ఇవాళ ఆ సంస్థలోని వ్యక్తులు సర్దార్ పటేల్ వారసత్వాన్ని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్‌ను రాజ్యాంగ సభలో సభ్యుడిగా చేయడంలో గాంధీజీ, సర్దార్ పటేల్ ముఖ్యమైన పాత్ర పోషించారన్నారు. పార్లమెంటు ప్రాంగణంలో మహాత్మా గాంధీ, బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎత్తివేయడం ద్వారా ఆ మహనీయులను నరేంద్ర మోడీ ప్రభుత్వం అవమానించిందని ధ్వజమెత్తారు. అంబేద్కర్ నామజపం పేరుతో హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ పార్లమెంట్ లో అమిత్ షా బాబా సాహెబ్‌ను ఎగతాళి చేశారని కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగాన్ని ఎలా కాపాడుకోవాలో తెలుసన్నారు.

# దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసు.. ఆ ఐదుగురికి ఉరి శిక్ష ఖరారు

దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో గతంలో ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పునే తెలంగాణ హైకోర్టు ఖరారు చేసింది. పేలుళ్ల కేసులో దోషులుగా ఉన్న ఆ ఐదుగురికి ఎన్ఐఏ కోర్టు విధించిన ఉరిశిక్షను సమర్థించింది. బాంబు పేలుళ్ల కేసులో దోషులుగా తేలిన ఐదుగురికి ఎన్ఐఏ కోర్టు 2016లో ఉరిశిక్ష విధించింది. ఆ శిక్షను రద్దు చేయాలని కోరుతూ దోషులు తెలంగాణ హైకోర్టులో అప్పీల్ పిటిషన్ దాఖలు చేశారు.

దోషుల అప్పీల్ పిటిషన్‌పై ఇప్పటికే విచారణ జరిపిన హైకోర్టు మంగళవారం తీర్పు చెప్పింది. దోషుల పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్లు తెలిపింది. కాగా దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్ బస్టాప్‌లో, మిర్చిపాయింట్ వద్ద జరిగిన జంట పేలుళ్లలో 18 మంది మరణించారు. 131 మంది గాయపడ్డారు. ఐదుగురు నిందితులకు ఎన్ఐఏ కోర్టు ఉరిశిక్ష విధిస్తూ 2016 డిసెంబర్ 13న తీర్పు చెప్పింది.
ఐదుగురు ముద్దాయిలు ఈ తీర్పును రద్దు చేయాలని హైకోర్టులో అప్పీలు చేశారు. ఇటీవల విచారణ పూర్తి చేసిన హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కే లక్ష్మణ్, జస్టిస్ పీ శ్రీసుధతో కూడిన ధర్మాసనం మంగళవారం తీర్పు చెప్పింది. అయితే ప్రధాన నిందితుడు మహమ్మద్ రియాజ్ అలియాస్ రియాజ్ భత్కల్ ఇంకా పరారీలోనే ఉన్నాడు.

# హైకోర్టులో ఎదురు దెబ్బ.. సుప్రీంకోర్టుకు దిల్‌సుఖ్ నగర్ జంట పేలుళ్ల కేసు నిందితులు



దిల్‌సుఖ్ నగర్ జంట పేలుళ్ల కేసులో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. పేలుళ్లకు పాల్పడ్డ ఐదుగురు నిందితులకు ఉరిశిక్ష సరైనదేనని తీర్పు వెల్లడించింది. NIA ట్రయల్ కోర్టు విధించిన తీర్పును హైకోర్టు సమర్థించింది. కాగా, దిల్‌సుఖ్ నగర్లో మారణహోమం సృష్టించిన నిందితులకు 2016 డిసెంబర్ 13న ఎన్ఐఏ కోర్టు ఉరిశిక్ష విధిస్తూ తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. ఎన్ఏఐ కోర్టు తీర్పును నిందితులు తెలంగాణ హైకోర్టులో సవాల్ చేశారు.

ఉరిశిక్ష విధిస్తూ ఎన్ఏఐ కోర్టు జారీ చేసిన ఆదేశాలను కొట్టివేయాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన తెలంగాణ హైకోర్టు 2025, ఏప్రిల్ 8న తుది తీర్పు వెలువరించింది. నిందితులకు ఉరి శిక్ష విధిస్తూ ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు సమర్థించింది. దీంతో నిందితులు కీలక నిర్ణయం తీసుకున్నారు.
హైకోర్టులో ఎదురు దెబ్బ తగలడంతో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించుకున్నారు. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామని నిందితుల తరుపు న్యాయవాదులు తెలిపారు. నెల రోజుల్లో సుప్రీంకోర్టులో ఛాలెంజ్ పిటిషన్ దాఖలు చేస్తామని పేర్కొన్నారు. దీంతో దేశ సర్వోన్నత న్యాయస్థానం నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది.

2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్ బస్టాండ్ సమీపంలో కొద్ది నిమిషాల గ్యాప్?లోనే రెండు పేలుళ్లు జరిగాయి. మొదట బస్టాండ్ ఎదురుగా ఒక బాంబ్ పేలిన కొద్దిసేపటికే.. 150 మీటర్ల దూరంలోనే మరో బ్లాస్ట్ సంభవించింది. టిఫిన్ బాక్సులో బాంబు పెట్టి.. టెర్రరిస్టులు ఈ దాడికి పాల్పడ్డారు. పేలుళ్ల ధాటికి 17 మంది మరణించగా, దాదాపు 130 మందికిపైగా గాయపడ్డారు.బ్లాస్ట్ కేసును NIA దర్యాప్తు చేసింది.
ఇండియన్ ముజాహిద్దీన్ ఉగ్రసంస్థ సహ వ్యవస్థాపకుడు యాసిన్ భత్కల్, అసదుల్లా అక్తర్ (యూపీ), జియా-ఉర్-రెహమాన్ (పాకిస్థాన్), తెహసీన్ అక్తర్ (బీహార్), అజాజ్ షేక్ (మహారాష్ట్ర) కలిసి ఈ దాడికి పాల్పడినట్లు ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. ప్రధాన నిందితుడు మహమ్మద్ రియాజ్ అలియాస్ రియాజ్ భత్కల్ పరారీలో ఉండగా, మిగిలిన అసదుల్లా అక్తర్ అలియాస్ హద్ది, జియా ఉర్ రహమాన్ అలియాస్ వఘాస్, మహమ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్, మహమ్మద్ అహ్మద్ సిద్ధిబప అలియాస్ యాసిన్ భత్కల్, అజాజ్ షేక్ అలియాస్ సమర్ ఆర్మాన్ తుండె అయిదుగురికి ఎన్ఐఏ కోర్టు ఉరిశిక్ష విధించింది.

# నిరూపిస్తే.. మీ ఇంట్లో గులాంగిరీగా పనిచేస్తా

కావాలనే తన క్యారెక్టర్ దెబ్బతీయడానికి ఒక ఎమ్మెల్యే, మరో మాజీ ఎమ్మెల్యే కలిసి అభూత కల్పనలు సృష్టిస్తున్నారని విమర్శించారు స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి. తాను అవినీతికి, కబ్జాలకు పాల్పడినట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, ఆ ఇద్దరికీ చీము నెత్తురు ఉంటే తన సవాల్ ను స్వీకరించాలని కడియం శ్రీహరి డిమాండ్ చేశారు.
దేవునూర్ గుట్టల వ్యవహారంపై హన్మకొండ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కడియం శ్రీహరి మీడియా సమావేశం మాట్లాడుతూ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి.. మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పై విరుచుకుపడ్డారు. ‘ నేను, నా కుటుంబ ఆక్రమిస్తున్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారనీ
ఆ భూములను కాపాడడానికి ప్రయత్నం చేస్తుంటే కబ్జా అనడం సిగ్గుచేటని కడియం ఆరోపించారు ఆధారాలు ఉంటే ప్రజలు ముందు పెట్టాలని తప్పు ప్రచారం చేసే పత్రికలకు, చానెల్స్ కు, వ్యక్తులకు ఆధారాలు ఉంటే బయట పెట్టలని డిమాండ్ చేసారు. నిజమని నిరూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి జీనామా చేస్తా. లేదంటే న్యాయపరంగా వెళ్లాడనికి వెనకడను అని హెచ్చరించారు. 30 ఏళ్ల రాజకీయాలలో ఒక గంట కబ్జా చెయ్యలేదని, ఆధారాలు నిరూపిస్తే పల్లా, తాటికొండ రాజయ్యల ఇంట్లో గులాంగిరీగా పనిచేస్తా అని కడియం అన్నారు. ఆధారాలు నిరూపించకపోతే నా ఇంట్లో పల్లా రాజేశ్వర్ రెడ్డి, తాటికొండ రాజయ్య గులాంగిరి చెయ్యాలని డిమాండ్ చేశారు

# సీఎం రేవంత్‌కు ఎంపీ ఈటల సవాల్

బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా పూర్తి చేయలేదని.. దమ్ముంటే హామీల అమలుపై సీఎం రేవంత్ రెడ్డి చర్చకు రావాలని సవాల్ విసిరారు. అబిడ్స్, ఎల్బీనగర్.. ఎక్కడైనా చర్చకు తాను సిద్ధమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన వినాశనం వలన కేసీఆర్ పతనానికి 9 ఏళ్లు పడితే, రేవంత్ పతనానికి 9 నెలలే పట్టిందని తెలిపారు.

ప్రజలు రేవంత్ రెడ్డిని గెలిపించారని గొప్పలు చెప్పుకుంటున్నారని, నిజానికి ప్రజలు కేసీఆర్‌ను ఓడించారన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మరో అవకాశం వచ్చే పరిస్థితి లేదని, కాంగ్రెస్‌కు అసలు దేశంలోనే చోటు లేదని వెల్లడించారు. తదుపరి ఎలెక్షన్స్ లో బీజేపీ అధికారంలోకి రాకుండా ఎవరూ అడ్డుకోలేరని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.

# జీరో శాతానికి పడిపోయిన జీఎస్టీ వృద్ధిరేటు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ఫైర్

జీఎస్టీ వృద్ధిరేటు జీరో శాతానికి పడిపోవడంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2025 మార్చి నెల అధికారిక గణాంకాలను పరిశీలిస్తే భట్టి విక్రమార్క వాదనలు పూర్తిగా అవాస్తవమని తేలిపోయింది. మా సలహాలు, హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇంత తక్కువ జీఎస్టీ వృద్ధి ఇప్పటి వరకు ఎప్పుడూ నమోదు కాలేదు అని హరీశ్‌రావు తెలిపారు.

దేశీయ వృద్ధిరేటుతో పోలిస్తే రాష్ట్రం చాలా వెనుకబడి ఉంది. దేశ వ్యాప్తంగా సగటు జీఎస్టీ వృద్ధిరేటు 10 శాతం ఉంది. 2024-25లో రాష్ట్రం కేవలం 5.1 శాతం వృద్ధి సాధించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జీఎస్టీ వృద్ధి 12.3 శాతమన్న అసెంబ్లీలో భట్టి విక్రమార్క వ్యాఖ్యలు అవాస్తవమని తేలాయి. ఆర్థిక మంత్రి సభను మాత్రమే కాదు.. రాష్ట్ర పౌరులను మోసం చేశారు. కొవిడ్ వేళ తప్ప ఇంత తక్కువ జీఎస్టీ వృద్ధి ఎన్నడూ నమోదు కాలేదు. ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం.. నిర్లక్ష్యానికి నిదర్శనం. రాష్ట్ర వృద్ధి రేటు తగ్గడానికి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలే కారణం. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైంది. గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చు సామర్థ్యం తగ్గిపోయింది. హైడ్రా, మూసీ ప్రక్షాళన వంటి తప్పుడు విధానాలతో పెట్టుబడులు రావడం లేదు. ప్రజల చేతిలో డబ్బు లేకపోతే వినియోగం ఎలా పెరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అంకెల గారడీతో కాకుండా వాస్తవాల ఆధారంగా పాలన అందించాలని హరీశ్‌రావు సూచించారు.

# కురిడి గ్రామాన్ని మోడల్ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం: పవన్‌కల్యాణ్

కేరళ తరహాలో అరకు ప్రాంతాన్ని హోంటూరిజం పేరిట అభివృద్ధి చేస్తామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండోరోజు ఆయన పర్యటన కొనసాగింది. డుంబ్రిగుడ మండలం కురిడిలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామికి పవన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గిరిజనుల కోరిక మేరకు గ్రామాన్ని ఆయన సందర్శించారు.
అనంతరం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు. కురిడి గ్రామాన్ని మోడల్ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. గ్రామ దేవతల ఆలయాలను అభివృద్ధి చేసి స్థానికులకు ఉపాధి కల్పిస్తామన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉద్యాన పంటల మొక్కలను అందజేస్తామని చెప్పారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, పర్యాటకశాఖ సంయుక్త కార్యాచరణతో గ్రామంలో ప్రకృతి వ్యవసాయం, పర్యాటకానికి ప్రోత్సాహకాలు కల్పిస్తామన్నారు.
కురిడి గ్రామ అభివృద్ధికి పవన్ తన సొంత నిధుల నుంచి రూ.5లక్షలు ప్రకటించారు.

# పీ-4 అమలుకు రాష్ట్రస్థాయి సొసైటీ ఏర్పాటు.. సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ-4 కార్యక్రమాన్ని విస్తృతం చేసేందుకు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. సీఎం ఛైర్మన్‌గా రాష్ట్రస్థాయి సొసైటీ ఏర్పాటుకు చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. జీరో పావర్టీ, పీ-4పై నిర్వహించిన సమీక్షలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మార్గదర్శులను కలెక్టర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు గుర్తించేలా వ్యవస్థను రూపొందించనున్నట్లు సీఎం తెలిపారు. ఆగస్టు 15 నాటికి 5 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా కార్యాచరణ రూపొందించనున్నారు. పీ-4 కోసం మిలాప్, డొనేట్ కార్డ్, రంగ్ దే సంస్థల సహకారం తీసుకోవాలని సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు.
అలాగే, ఇందుకోసం ఒక సీఈవో, డైరెక్టర్‌కు అనుసంధానంగా కాల్ సెంటర్, టెక్నికల్ టీమ్, ప్రోగ్రామ్ టీమ్‌ని ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. జిల్లాల వారీగా ఏర్పాటు చేసే చాప్టర్లకు జిల్లా మంత్రి ఛైర్‌పర్సన్‌గా, నియోజకవర్గ చాప్టర్‌కు ఎమ్మెల్యే, గ్రామ, వార్డు స్థాయిల్లో సెక్రటేరియట్ చాప్టర్లకు ఛైర్‌పర్సన్‌గా పంచాయతీ కార్యదర్శిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఒక వ్యస్థను ఏర్పాటు చేస్తే.. కుటుంబాలను దత్తత తీసుకొనే కార్యక్రమాన్ని పకడ్బందీగా జరుగుతుందనేది ప్రభుత్వ ఆలోచన. మరోవైపు, ఈ పీ4 కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోవాలని చంద్రబాబు సూచించారు. ఆగస్టు నాటికి నమోదు ప్రక్రియ పూర్తి చేసి.. కార్యరూపం దాల్చేలా చర్యలు చేపట్టనున్నారు. వచ్చే ఉగాది నాటికి పీ4 కార్యక్రమం ద్వారా ఎంతవరకు సాధించాం? వార్షిక పురోగతిపై నివేదికను కూడా విడుదల చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

# కేసీఆర్ వ్యక్తి కాదు.. శక్తి.. ఎమ్మెల్యే సబిత కీలక వ్యాఖ్యలు



కేసీఆర్ వ్యక్తి కాదు ... ఓ శక్తి అని ఆయన లేకపోతే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేది కాదని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రరెడ్డి అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్‌లోని బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో నిర్వహించిన రజతోత్సవ సభ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం యావత్తు రాష్ట్రాన్ని, మేధావులను ఏకతాటి మీదకు తీసుకువచ్చి అప్పటి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ రాష్ట్రం సాధించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండి అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిందన్నారు. అబద్ధపు హామీలు, మోసపూరిత ప్రకటనలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసిందని, ప్రజలంతా మళ్లీ బీఆర్ఎస్‌ను కోరుకుంటున్నారని తెలిపారు. ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించే రజతోత్సవ సభకు జిల్లా నుంచి పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, మున్సిపల్ ఛైర్మన్లు భారీ సంఖ్యలో హాజరు కావాలని అన్నారు. అలాగే, ఆయా గ్రామాల నుంచి వచ్చే ప్రజలను క్షేమంగా తిరిగి తీసుకువచ్చే బాధ్యత కూడా మీరే తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేత



మోత్కూర్ 08ఏప్రిల్(క్రాంతి న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ కేంద్రంలోని బీఆర్ఎస్వి నాయకుల ఆధ్వర్యంలో కుల మరియు ఆదాయ పత్రాల విషయాల్లో విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి విద్యార్థులు అప్లై చేసిన వారికి తొందరగా మీ యొక్క సేవలను అందించాలని,లోన్స్ కోసం అప్లై చేసిన అప్లికేషన్లు, విద్యార్థుల అప్లికేషన్లు కలిపి ఉంచడంతో వారికి సమయానికి సర్టిఫికెట్స్ అందకపోయే ప్రమాదం ఉంది. విద్యార్థుల అప్లికేషన్లు రోజు వారిగా ఎంటర్ చేసి సర్టిఫికిట్స్ ఇవ్వగలరని కోరారు. పోటీ పరీక్షలు, ఉన్నత విద్యా కోసం కూల మరియు ఆదాయ పత్రాలు ఉపయోగపడుతాయి అని తెలియజేశారు. కావున వాటిని త్వరగా ఇవ్వగలరని ఎమ్మార్వో గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది.దీనికి ఎమ్మార్వో గారు సానుకూలంగా స్పందించారని బీఆర్ఎస్వి నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు పబ్బు ప్రవీణ్, జిట్ట సాయికుమార్, గనగని రాజేష్, దాసరి నరేష్, దాసరి నవీన్ కుమార్, అన్నందాసు విద్య సాగర్,పొన్నెబోయిన మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

# నేవూరు ధర్మేందర్ రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు.



మోత్కూర్ 8ఏప్రిల్(క్రాంతి న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని దాచారం గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేవూరు ధర్మేందర్ రెడ్డి తల్లి నేవూరు పిచ్చమ్మ ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించేందుకు రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మంగళవారం గ్రామానికి వెళ్లారు. ఈ సందర్భంగా పిచ్చమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన హరీష్ రావు, ధర్మేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారితోపాటు భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్ రెడ్డి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిలుమర్తి లింగయ్య, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేశ్.యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి నల్గొండ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి పలువురు మాజీ కార్పొరేషన్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులొచ్చాయ్..

## అబ్కారీశాఖ



హైదరాబాద్,ఏప్రిల్ 08(క్రాంతిన్యూస్ ):రాష్ట్రంలో మద్యం సరఫరా చేసేందుకు 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు వచ్చినట్లు తెలంగాణ అబ్కారీ శాఖ వెల్లడించింది. ఇందులో 331 రకాల స్వదేశీ లిక్కర్ బ్రాండ్లు కాగా.. 273 రకాల విదేశీ లిక్కర్ బ్రాండ్లకు దరఖాస్తుల వచ్చాయని పేర్కొంది. 47 కొత్త కంపెనీల నుంచి 386 రకాల కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు రాగా.. 45 పాత కంపెనీల నుంచి 218 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపింది.

తెలంగాణలో 604 కొత్త మద్యం బ్రాండ్ల అమ్మకాల అనుమతి కోసం 92 మద్యం సరఫరా కంపెనీలు దరఖాస్తు చేసినట్లు అబ్కారీ శాఖ తెలిపింది. దేశీయ, విదేశీ మద్యం బ్రాండ్ల కోసం టీజీబీసీఎల్ దరఖాస్తులను ఆహ్వానిస్తూ.. ఫిబ్రవరి 23న నోటిఫికేషన్ జారీ చేసినట్లు పేర్కొంది. తెలంగాణలో తొలిసారిగా కొత్త మద్యం బ్రాండ్ల అమ్మకాల కోసం 47 కొత్త కంపెనీలు 386 రకాల మద్యం బ్రాండ్లకు దరఖాస్తు చేసుకున్నాయంది. ఏప్రిల్ 2వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకొనేందుకు అవకాశం కల్పించినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ సి.హరికిరణ్ వివరించారు. ఈ దరఖాస్తుల పరిశీలన అనంతరం కొత్త బ్రాండ్లకు ప్రభుత్వ ఆమోద ముద్ర పడిన తర్వాత అనుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు.

# గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయల పెంపును ఖండిస్తున్నాం

**-గుండు వెంకటనర్సు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి**



మోత్కూర్ 8ఏప్రిల్(క్రాంతి న్యూస్): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపీనీలకు రాయితీయిలు ఇస్తూ, సంపన్నులకు దేశ సంపదను దోచిపెడుతూ, పేద మధ్యతరగతి ప్రజలపై, తీవ్ర బారాన్ని మోపుతూ గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు పెంచడాన్ని ఖండిస్తున్నామని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. ఆయన మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ. Gst పేరుతో పన్నులు, ఒకవైపు రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలతో సతమతం అవుతున్న సామాన్య ప్రజలపై మోడీ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను 50 రూపాయలు పెంచుతున్నట్లు ప్రకటించడం పేద ప్రజల నడ్డి విరచడమే అవుతుందని విమర్శించ్చారు. 2014 లో మోడీ ప్రభుత్వం వచ్చినప్పుడు రూ 399 లు గా ఉన్న గ్యాస్ సిలిండర్ ధర ఈ పదకొండేండ్లలో 920 కి పెరిగిందని, అంతర్ జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధర తగ్గినప్పటికి, దేశీయంగా ఇందన ధరలను కేంద్రంలోని మోడీ సర్కార్ సవరించక పోగా, గ్యాస్ ధర పెంచిందని విమర్శించ్చారు. పేద మధ్యతరగతి ప్రజల పట్ల బీజేపీ ప్రభుత్వ విధానాలను ప్రజలంతా ముక్తా కంఠంతో ఖండించాలని కోరారు.

# ఉపాధి కూలీ వేతనాలు పెంపు పై హర్షం





మోత్కూర్ 8ఏప్రిల్(క్రాంతి న్యూస్)ఉపాధి హామీ పని దినాలు పెరగడం ద్వారా ఎక్కువ నిధులు సాధించుకుని, కుల సంఘ భవనాలు నిర్మించుటకు గాను, గ్రామాల్లో చెరువుల తవ్వకం, రోడ్ల అభివృద్ధి పనులు వేగవంతంగా చేసుకునే అవకాశం కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కల్పించింది.ఈ పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద కుటుంబాలకు కనీసం వందరోజుల పని కల్పిస్తూ వారి జీవనోపాధిని మేరుగు పరచడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తుంది, దీంతోపాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆర్థిక భద్రత ఉపాధి దొరుకుతుండడంతో పల్లెల నుంచి పట్టణాలకు వలస వెళ్లి వారి సంఖ్య గణనీయంగా తగ్గే ఛాన్స్ ఉంది దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఉపాధి హామీ పథకం కూలీల వేతనాలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో రూ.300 నుంచి రూ.307కి పెంచింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గుదే మధుసూదన్ యాదవ్ , మండల ప్రధాన కార్యదర్శి రాదారపు మల్లేశం, నల్లపోగుల వెంకటేష్ బత్తిని సతీష్ మార్గం సుజాత తదితరులు పాల్గొన్నారు

# తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా ఇవ్వాలి

హుస్నాబాద్ ,ఏప్రిల్ 08(క్రాంతిన్యూస్ ):సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో 1, 3 వ వార్డులో చెత్త విభజన పై జరుగుతున్న అవగాహన కార్యక్రమాలలో పురపాలక సంఘం కమిషనర్ టీ మల్లికార్జున్ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ కూడా తడి చెత్త పొడి చెత్త మరియు హానికరమైన చెత్తగా వేరుచేసి పురపాలక సంఘ వాహనానికి అందించాలని, ప్రస్తుతం 40% ఇంటి యజమానులు చెత్తను వేరు చేసి ఇస్తున్నారని, 100% కావాలంటే పట్టణ ప్రజలందరూ చెత్త విభజనకు సహకరించి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని,బహిరంగంగా చెత్త వేస్తే సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2016, తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం , పర్యావరణ అధికారి రవికుమార్, వార్డ్ ఆఫీసర్లు వెంకటేష్, సాంబరాజు, సత్తార్, వెంకటేష్, బసిల్ ఫౌండేషన్ సూపర్వైజర్ నవీన్,వార్డ్ ఆర్పీలు, జవాన్ ప్రభాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రకృతి విధ్వంసానికి నష్టపోయిన అరటి తోట

వెంకటాపూర్ ,ఏప్రిల్ 08(క్రాంతిన్యూస్ ):వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన పిట్టల సురేష్ , పిట్టల పిట్టల నారాయణకు చెందిన పాలంపేట రోడ్ లోనే కొగ్గాని కుంట పక్కన గల పొలంలో మూడు ఎకరాలు అరటి తోట సాగు చేస్తున్నారు నిన్న వచ్చిన సుడి గాలి విధ్వంసానికి ఇంకో 30 రోజుల్లో చేతుకొచ్చే అరటి గెలలు అరటి తోట పూర్తిగా కుప్పకూలిపోవడం జరిగింది చేతికొచ్చిన పంట నష్టపోవడంతో బాధిత రైతులు పిట్టల నారాయణ పిట్టల సురేష్ ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు మంత్రి సీతక్క గారు కరుణించి ఆదుకొని మూడు ఎకరాలకు గాను ఆరు లక్షల నష్ట పరిహారం చెల్లించాలని బాధిత రైతులు మంత్రి సీతక్క గారిని వేడుకుంటున్నారు హార్టికల్చర్ అధికారులు మరియు వ్యవసాయ అధికారులు కుప్పకూలిపోయిన అరటి తోటను సందర్శించి తగు రిపోర్టు పంపగలరని వేడుకుంటున్నాము





# గ్యాస్ ధరలు తగ్గించాలి

**- కేంద్రంపై మండిపడిన మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నల్ల అండాలు శ్రీరాం**

తొర్రూర్ ,ఏప్రిల్ 08(క్రాంతిన్యూస్ ):కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నల్ల అండాలు శ్రీరాం డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన మార్కెట్ కమిటీ సమావేశంలో ఆమె కేంద్రంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తుంటే, కేంద్రం?వే రీతిలో వ్యవహరిస్తోంది. ఇది పేదల పట్ల వివక్ష" అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్యాస్ ధరలు పెంచి వందలాది కోట్ల రూపాయల భారాన్ని పేదలపై మోపడం అన్యాయమని ఆమె వ్యాఖ్యానించారు.

గత పన్నెండేళ్లుగా బీజేపీ ప్రభుత్వం పేదలకు మేలు చేసే ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేదని ఆరోపించిన శ్రీరాం, "ధరలు పెంచుతూ పేదవాడిపై ప్రతాపం చూపించడం తప్ప మరొకటి కాదు" అన్నారు. గ్యాస్ ధరలు వెంటనే తగ్గించకపోతే పెద్ద స్థాయిలో ప్రజా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

రాష్ట్రంలో సన్నబియ్యం పథకాన్ని అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రశంసలు వెల్లువెత్తించగా, కేంద్ర బీజేపీ ప్రభుత్వంపై 'బోగస్ ప్రచారం' మాత్రమే చేస్తుందని



మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో కొడకండ్ల మార్కెట్ డైరెక్టర్లు దేశగాని నాగరాజు, బత్తుల వెంకన్న, గిరగాని క్రాంతికుమార్, నారెడ్డి వెంకట్ రెడ్డి, బానోత్ యాకుబ్, సీనియర్ నాయకులు భూక్య వీర్య నాయక్ దారావత్ రవి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీనియర్ న్యాయవాది

## బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కాసుల వెంకట్ జన్మదిన వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం,ఏప్రిల్ 08(పబ్లిక్ న్యూస్ ):సీనియర్ న్యాయవాది, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కాసుల వెంకట్ హృదయపూర్వక జన్మదిన వేడుకలు మంగళవారం న్యాయవాద మిత్రుల సమక్షంలో అత్యంత హర్షాతిరేకాల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థి దశ నుండే రాజకీయంలో ఉంటూ స్థానిక శ్రీ రామచంద్ర కళాశాల నందు విద్యార్థి సంఘానికి జాయింట్ సెక్రటరీగా , కళాశాల అధ్యక్షునిగా ఎన్నికై, అనేక విద్యార్థి ఉద్యమంలో పాల్గొని శ్రీ రామచంద్ర కళాశాల గవర్నమెంట్ చేయటంలో కీలక పాత్ర పోషించినారు సర్ సి ఆర్ రెడ్డి న్యాయ కళాశాల నందు విద్యార్థి నాయకునిగా ఎన్నుకోబడ్డారు. కొత్తగూడెం పురపాలక సంఘం మొట్టమొదటి ఎన్నికల్లో కౌన్సిలర్ గా ఫ్లోర్ లీటర్ గా బాధ్యతలు నిర్వహించినారు కొత్తగూడెం న్యాయవాద సంఘమునికి ఉపాధ్యక్ష అధ్యక్ష పదవులు చేసి అనునిత్యం ప్రజల మధ్య ఉండే వెంకటన్న కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేశారు

అలాగే యువ న్యాయవాది ఉప్పు అరుణ్ జన్మదిన వేడుకలు కూడా ఎంతో ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భాన్ని స్మరించుకుంటూ, వీరు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో ఆనందంగా జరుపుకోవాలని, భగవంతుడు వారి జీవితాన్ని ఆయురారోగ్యాలతో, శాంతి సంపదలతో చల్లగా కాపాడాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నాం అని అన్నారు.



# నా కార్లు ఎత్తుకెళ్లాడు..

## మంచు విష్ణుపై మనోజ్ మరో ఫిర్యాదు



మంచు వారి ఫ్యామిలీలో మంటలు ఇంకా చల్లారట్లేదు. ఆ మధ్య గొడవలు, కొట్లాటలు, కేసులతో అగ్గిరాజేసిన మంచువారి కలహాలు.. పోలీసులు కౌన్సిలింగులతో కాస్త సద్దుమణిగినట్టు కనిపించాయి. కానీ అవి నివురుగప్పిన నిప్పులా కొనసాగుతూనే ఉన్నట్టుగా.. తాజా పరిణామం చూస్తే అర్థమవుతోంది. మంచు మనోజ్ మరోసారి తన సోదరుడు మంచు విష్ణుపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈసారి ఏకంగా 150 మంది తన ఇంట్లో చొరబడ్డారని.. తన కార్లతో పాటు వ్యక్తిగత వస్తువులు కూడా ఎత్తుకుపోయారంటూ ఫిర్యాదు చేయటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

నార్సింగి పోలీస్ స్టేషన్‌లో మంచు విష్ణుపై ఫిర్యాదు చేసిన మంచు మనోజ్.. కంప్లైంట్‌లో కీలక విషయాలు వెల్లడించాడు. మనోజ్ తన ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. జల్‌పల్లిలోని తన నివాసంలోకి 150 మంది వ్యక్తులు అక్రమంగా చొరబడ్డారని.. వారు తనకు చెందిన కారు, వ్యక్తిగత వస్తువులు తీసుకెళ్లారని ఆరోపించాడు. అయితే.. ఈ దాడి అనంతరం.. చోరీకి గురైన తన కారు ఇప్పుడు మంచు విష్ణు ఆఫీసులో కనిపిస్తోందని మనోజ్ పోలీసులకు తెలిపారు. ఈ అంశంపై పోలీసులు విచారణ ప్రారంభించారు. దీనికి సంబంధించి వాహన వివరాలు, సీసీటీవీ ఫుటేజ్, సాక్ష్యాలు సేకరిస్తున్నారు.

అయితే.. గతంలో జరిగిన గొడవల సందర్భంగా పోలీసులు మంచు ఫ్యామిలీకి పలు సూచనలు చేసిన విషయం తెలిసిందే. కుటుంబ తగాదాలు ఏమైనా ఉంటే ఇంట్లోనే కూర్చొని పరిష్కరించుకోవాలని.. రోడ్డుపైకి వచ్చి రౌడీల్లా వ్యవహరించొద్దంటూ గట్టిగానే హెచ్చరించారు. ఈ హెచ్చరికల నేపథ్యంలో.. ఈసారి జరిగిన దాడి విషయాన్ని కుటుంబ స్థాయిలో పరిష్కరించేందుకు తండ్రి మోహన్‌బాబుతో మాట్లాడేందుకు ప్రయత్నించినప్పటికీ.. ఆయన స్పందించలేదని మనోజ్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఆయనతో మాట్లాడాలనుకున్నా.. కానీ ఆయన అందుబాటులో లేరు." అని మీడియాతో తెలిపారు.

నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ వ్యవహారానికి సంబంధించిన అన్ని కోణాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఫిర్యాదులో పేర్కొన్న వ్యక్తుల గుర్తింపు, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయని పోలీసులు పేర్కొన్నారు. ఈ ఘటనపై సోషల్ మీడియాలో అప్పుడే చర్చ మొదలైంది. మంచు ఫ్యామిలీ మంటలు ఇంకా చల్లరనట్టున్నాయిగా అంటూ నెటిజన్లు ఫన్నీ కామెంట్లు చేస్తున్నారు.

## అకీరా పుట్టినరోజే ఇలా జరగడం బాధాకరం

### - పవన్ కల్యాణ్



సింగపూర్‌లో తన చిన్నకొడుకు మార్క్ శంకర్ పవనోవిచ్ ప్రమాదానికి గురి కావడంపై జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ప్రమాద తీవ్రత ఇంతలా ఉంటుందని ఊహించలేదని.. తన కొడుకుకు గాయాలైన మాట వాస్తవమేనని ధృవీకరించారాయన. మంగళవారం సాయంత్రం జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన ఈ అంశంపై మీడియాతో మాట్లాడారు.

ఉదయం అరకు పర్యటనలో ఉండగా నాకు ఫోన్ వచ్చింది. సింగపూర్ హైకమిషనర్ సమాచారం అందించారు. నా కొడుకు మార్క్ శంకర్ స్కూల్‌లో ప్రమాదం జరిగింది. మొదట చిన్నపాటి అగ్ని ప్రమాదం అనుకున్నా. కానీ, ప్రమాద తీవ్రత ఇంత ఉంటుందని ఊహించలేదు. 30 మంది పిల్లలు సమ్మర్ క్యాంప్‌లో ఉండగా ఈ ప్రమాదం జరిగింది. ఓ పసిబిడ్డ చనిపోయింది. నా కుమారుడు మార్క్ శంకర్‌కు చేతులకు, కాళ్లకు గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లినట్లు తెలిసింది. ప్రధాని మోదీ ఫోన్? చేసి విషయం తెలుసుకున్నారు. నా పెద్దకొడుకు అకీరా పుట్టినరోజే చిన్నకొడుక్కి ఇలా జరగడం బాధాకరం" అని పవన్ అన్నారు.

సింగపూర్‌లో నా కుమారుడి అగ్నిప్రమాదంపై స్పందించిన ప్రధాని మోదీ కి ధన్యవాదాలు. అలాగే సీఎం చంద్రబాబు, మాజీ సీఎం జగన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేటీఆర్ సహా అందరికీ పేరుపేరున కృతజ్ఞతలు అని పవన్ అన్నారు.

ఏప్రిల్ 8వ తేదీ ఉదయం 9,45గం. ప్రాంతంలో సింగపూర్ రివర్ వ్యాలీ రోడ్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. ప్రమాద సమయంలో బడిలో 80 మంది పిల్లలు ఉన్నారు. అరగంటపాటు శ్రమించిన ఫైర్ సిబ్బంది మంటల్ని అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో ఓ చిన్నారి మరణించగా.. 15 మంది పిల్లలు, నలుగురు స్టాఫ్ గాయపడ్డారు. ఈ ఘటనపై అక్కడి అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు. పవన్–అన్నాలెజినోవాలకు కూతురు పోలేనా అంజనా పవనోవా, కొడుకు మార్క్ శంకర్ పవనోవిచ్ సంతానం.

## హత్యా రాజకీయాల కోసమే జగన్ పర్యటన

అనంతపురంలో మంగళవా రం ఆయన మాట్లాడారు. 'రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలకు నాంది పలికిం ది జగన్ కుటుంబమే. జగన్ ఫ్యామిలీ వందలాది మంది ప్రాణాలు తీసింది. శ్రీసత్యసాయి జిల్లాలో జరిగిన హత్యతో రాజకీయాలు చేయడానికే జగన్ వచ్చారు. తల్లిని, చెల్లిని ఇంటి నుంచి గెంటేసిన జగన్ చరిత్ర అందరికీ తెలుసు. అలజడి, వైషమ్యాలు, విద్వేషాలు సృష్టించేందుకే జగన్ పాపిరెడ్డిపల్లికి వచ్చారు. ఎన్నికల్లో 11 సీట్లతో ప్రజలు గట్టి గుణపాఠం చెప్పినా జగన్ వ్యవహార శైలిలో మార్పు రాలేదు' అని సత్యకుమార్ విమర్శించారు.



# ట్రంప్ పై రివర్స్ ఎటాక్!.. దెబ్బకు దిగొస్తాడా!!



సీతయ్య ఎవరి మాటా వినడని మనకు తెలుసు కదా! అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ కూడా అలాంటోడే. గట్టిగా మాట్లాడితే.. అంతకుమించినోడే! ట్రంప్ ఎవ్వరినీ లెక్క చేయడు. ఆయన లెక్క ఆయనకు ఉంటుంది. అందుకోసమే.. అగ్రరాజ్యాధినేతగా అతను తీసుకునే ప్రతి నిర్ణయం ఓ సంచలనం. ప్రెసిడెంట్??గా పగ్గాలు చేపట్టాక.. ట్రంప్ నిర్ణయాలు ప్రపంచ దేశాల ఆగ్రహానికి కారణమవుతున్నాయ్. ఇదంతా అమెరికా కోసమేనని చెబుతున్నా.. అక్కడి జనం ఒప్పుకోవట్లేదు. పైగా.. ట్రంప్ మీదే మండిపడుతున్నారు. అమెరికా వీధుల్లో నిరసనలు చూశాక ఒకటే అనిపించింది.. ట్రంప్‌పై తిరుగుబాటు మొదలైందా? అని! అగ్రరాజ్యంలో ఎగసిపడ్డ ఆందోళనలు దేనికి సంకేతం?

ట్రంప్ నిర్ణయాలు జనానికి చిర్రెత్తిస్తున్నాయా?

అమెరికా ఒక్కసారిగా భగ్గుమంది. ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ వివాదాస్పద విధానాలు, నిర్ణయాలకు వ్యతిరేకంగా.. దేశవ్యాప్తంగా నిరసనలు ఉవ్వెత్తున ఎగసిపడ్డాయ్. రిపబ్లికన్ పార్టీ పాలనా తీరుపై అగ్రరాజ్యం ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ప్రెసిడెంట్ ట్రంప్ తీరును నిరసిస్తూ దేశమంతటా నిరసనలు వెల్లువెత్తాయి. ట్రంప్ రెండోసారి అధ్యక్ష పగ్గాలు చేపట్టిన తర్వాత జరిగిన అతి పెద్ద నిరసన ఇదే.

50 రాష్ట్రాల్లో 1200లకు పైగా ప్రాంతాల్లో ర్యాలీలు..

హ్యాండ్స్ ఆఫ్ పేరుతో వేలాది మంది అమెరికన్లు వీధుల్లోకి వచ్చి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 50 రాష్ట్రాల్లో 1200లకు పైగా ప్రాంతాల్లో జరిగిన ఈ ర్యాలీలు.. అమెరికా చరిత్రలోనే ఓ అరుదైన సంఘటనగా నిలిచాయ్. నిరసనలకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారి.. మొత్తం వరల్డ్ అటెన్షన్‌ని గ్రాబ్ చేశాయ్. కార్మిక యూనియన్లు, పౌర హక్కుల సంఘాలు, స్వలింగ సంపర్క సంస్థలు, న్యాయవాద సంఘాలు, సీనియర్ సిటిజన్ల లాంటి 150 సంఘాలు చేపట్టిన ఈ హ్యాండ్సాఫ్ నిరసనలకు జనం వెల్లువెత్తారు.

ప్రభుత్వ ఉద్యోగాల తగ్గింపు, ప్రజా సేవల్లో కోత

అధ్యక్షుడిగా ట్రంప్ పగ్గాలు చేపట్టిన నాటి నుంచి లేటెస్ట్ టారిఫ్‌ల విధింపు వరకు ప్రతి నిర్ణయం, ప్రతి విధానంపై.. అమెరికా అంతటా వేలాది మంది జనం రోడ్ల మీదికొచ్చి నిరసన తెలియజేశారు. ప్రభుత్వ ఉద్యోగాల తగ్గింపు, ప్రజా సేవల్లో కోత, ఆర్థిక వ్యవస్థ, వలస విధానం, మానవ హక్కులు, వివాదాస్పద సామాజిక విధానాలపై.. అన్ని రకాల గ్రూపులు, సంస్థలు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ర్యాలీలు నిర్వహించాయ్.

ఫెడరల్ ఏజెన్సీల్లో భారీ కోతలపైనా తీవ్ర వ్యతిరేకత

ముఖ్యంగా.. వాషింగ్టన్ డీసీలోని నేషనల్ మాల్, న్యూయార్క్, లాస్ ఏంజిల్స్ ప్రాంతాల్లో నిరసనలు ఉద్ధృతంగా సాగాయి. ప్రజాస్వామ్య సంస్థలను ట్రంప్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. ఇక.. ఎలాన్ మస్క్ ఆధ్వర్యంలో నడుస్తున్న డోజ్.. ఫెడరల్ ఏజెన్సీల్లో విధిస్తున్న భారీ కోతలపైనా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ ప్రయత్నాలన్నీ పన్ను చెల్లింపుదారులకు బిలియన్లకొద్దీ డాలర్లు ఆదా చేస్తుందని చెబుతున్నా.. చాలా మంది అమెరికన్లు ఈ చర్యలను సమర్థించడం లేదు. ముఖ్యమైన సేవలను నిర్వీర్యం చేస్తున్నట్లుగానే చూస్తున్నారు.

హెల్త్ కేర్ నిధులకు కోత విధించడంపైనా జనం మండిపాటు

మరోవైపు.. సామాజిక భద్రతా కార్యాలయాల మూసివేత, ఉద్యోగుల తొలగింపు, హెల్త్ కేర్ నిధులకు కోత విధించడంపైనా జనం మండిపడుతున్నారు. హ్యాండ్స్ ఆఫ్ అవర్ డెమోక్రసీ, డైవర్సిటీ ఈక్విటీ ఇంక్లూజన్ మేక్స్ అమెరికా స్ట్రాంగ్ అని రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శించారు. ప్రెసిడెంట్ ట్రంప్, ఎలాన్ మస్క్ తీసుకుంటున్న నిర్ణయాలు.. ప్రపంచానికే సవాల్ విసురుతున్నాయని, వలసదారుల పట్ల ప్రభుత్వ వైఖరి దారుణంగా ఉంటోందనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. ట్రంప్ ప్రపంచాన్నే ఆర్థికమాంద్యంలోకి నెట్టబోతున్నాడనే నినాదాలు వినిపించాయి.

ట్రంప్ పాలనపై ప్రజల్లో పెరిగిన అసంతృప్తి!

2017 తర్వాత.. అమెరికాలో ఇంత పెద్ద ఎత్తున నిరసనలు జరగడం ఇదే తొలిసారి. అమెరికా వ్యాప్తంగా సాగిన ఈ ఆందోళనలు, జనం నుంచి వ్యక్తమైన ఆగ్రహావేశాలు.. ట్రంప్ పాలనపై ప్రజల్లో పెరిగిన అసంతృప్తిని స్పష్టంగా చాటాయి. నిరసనకారులంతా.. తమ డిమాండ్లని బలంగా వినిపిస్తూ.. ప్రభుత్వ విధానాల్లో మార్పు రావాలని డిమాండ్ చేస్తున్నారు. సోషల్ మీడియాలోనూ ఈ వీడియాలు, సందేశాలు వైరల్‌గా మారాయి. దాంతో.. ఈ ఉద్యమం మరింత ఊపందుకునే అవకాశం కనిపిస్తోంది.


అమెరికాలో పౌర సేవలు, వనరులపై తీవ్ర ప్రభావం

ప్రజల అవసరాలతో పనిలేకుండా ట్రంప్ సర్కార్ వ్యవహరిస్తోందనే చర్చ అమెరికాలో మొదలైంది. ట్రంప్ ప్రభుత్వం సరైన దిశలో నడవట్లేదని.. ఉద్యోగాల్లో భారీ కోతలతో అమెరికాలో సేవలు, వనరులపై తీవ్ర ప్రభావం పడుతోందనే ఆందోళన జనంలో ఉంది. విద్య, సామాజిక భద్రత, మెడికేర్, మాజీ సైనికు హక్కులు సహా ఏదీ సవ్యంగా లేవంటున్నారు. ట్రంప్ విధించిన టారిఫ్‌లపైనా ప్రపంచవ్యాప్తంగా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అనేకమంది అమెరికన్లు కూడా ఈ విషయంలో ఆగ్రహంగానే ఉన్నారు. అయినాసరే.. ఈ నిరసనల్ని వైట్ హౌజ్ తోసిపుచ్చింది.

ప్రపంచవ్యాప్తంగా అమెరికా ప్రజల ఆందోళనలపై చర్చ

ప్రెసిడెంట్ ట్రంప్ ఆలోచనలు స్పష్టంగా ఉన్నాయని.. అర్హులైన పౌరుల సామాజిక భద్రత, ఆరోగ్య సాయానికి ఎప్పుడూ అండగా ఉంటారని తెలిపింది. ఏదేమైనా.. అమెరికా ప్రజలు రోడ్లపైకి వచ్చి తెలిపిన నిరసనలు.. కేవలం ట్రంప్ విధానాలపైనే కాదు.. అమెరికా రాజకీయ వ్యవస్థలోని లోతైన విభేదాలని కూడా బయటపెడుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అమెరికా ప్రజల ఆందోళనలపై చర్చ జరుగుతోంది. దాంతో.. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు.. ప్రెసిడెంట్ ట్రంప్ ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఆసక్తిగా మారింది. మరోవైపు.. అమెరికా భవిష్యత్ ఏ దిశగా సాగుతుందనేది కూడా ఇంట్రస్టింగ్‌గా మారింది.

## బంగాళాఖాతంలో అల్పపీడనంతో ఏపీలో వర్షాలు.. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ




నైరుతి, ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో బలపడిన అల్పపీడనం అదే ప్రాంతంలో కొనసాగుతోందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. 'ఇది వచ్చే 24 గంటల్లో ఉత్తర వాయువ్యదిశగా, ఆ తర్వాత ఉత్తర–ఈశాన్య దిశగా వచ్చి ఆతదుపరి 24 గంటల్లో మధ్యబంగాళాఖాతంలో క్రమంగా బలహీనపడుతుంది. బుధవారం, గురువారం అకస్మాత్తుగా పిడుగులతో కూడిన వర్షాలకు అవకాశం ఉంది. శు క్రవారం (11 తేదీ) ఉత్తరాంధ్ర జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలి, చెట్లు క్రింద నిలబడరాదు' అని సూచించారు. ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాలో రాగల 24 గంటల్లో చాలా చోట్ల ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. విశాఖపట్నంలో ఉరుములతో కూడిన భారీ వర్షం పడే అవకాశం ఉందని.. కోస్తాంధ్రకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.

'అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం, ఏలూరు జిల్లా పోలవరం, వేలేరుపాడు మండలాల్లో తీవ్ర వేడిగాలులు ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇవాళ వేడగాలులు 25 మండలాల్లో వీస్తాయి. మంగళవారం నంద్యాల జిల్లా దొర్నిపాడు, వైఎస్సార్ కడప జిల్లా మద్దూరులో 41.5 డిగ్రీలు, కర్నూలు జిల్లా కామవరం 40.7 డిగ్రీలు, పల్నాడు జిల్లా రావిపాడులో 40.6 డిగ్రీలు, ప్రకాశం జిల్లా దరిమడుగలో 40.6 డిగ్రీలు చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైంది. 25 ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి' అని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు.

## ఊట్ల తోగు గోత్తికోయ గూడెంను సందర్శించిన ఆర్డబ్ల్యూఎస్ డీఈ సునీత



వెంకటాపూర్ ,ఏప్రిల్ 08(క్రాంతిన్యూస్ ):పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు మంగళవారం వెంకటాపూర్ మండలం బూరుగుపేట గ్రామ శివారులోని అటవీ ప్రాంతం లో గల ఊట్ల తోగు గోత్తికోయ గూడెంను ఆర్డబ్ల్యూఎస్ డీఈ సందర్శించారు. సుమారు 10 కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతం లో బండిపై వెళ్లిన డి ఈ సునీత ముందు గా గ్రామస్తులతో మాట్లాడి తాగు నీటి సమస్యలను అడిగితెలుసుకున్నారు. అదేవిదంగా తాగు నీటి సమస్య పరిష్కారం కొరకు చేపట్టాలసిన ఏర్పాట్లను పరిశీంచారు. అనంతరం డి ఈ సునీత గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గోత్తి కోయ గుడాల్లో తాగు నీటి సమస్య ఉండకూడదనే ఉదేశ్యం తో మంత్రి సీతక్క ఆదేశాల మేరకు గోత్తి కోయ గుడాల్లో పర్యటించడం జరుగుతుందని ఆమె తెలిపారు. అందులో భాగంగానే తాము ఊట్ల తోగు గోత్తి కోయ గూడెం ను సందర్శించటం జరిగిందని అన్నారు. తాగు నీటి వసతి కల్పించేందుకు ఏర్పాట్లను పరిశీలించటం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఆమె వెంట ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రవీణ్ ఉన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి ఉత్సవ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



ధర్మారం,ఏప్రిల్ 08(క్రాంతిన్యూస్ ):మంగళవారం రోజున ధర్మారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి ఉత్సవ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

గౌరవ అధ్యక్షులుగా మేడ వేణి శ్రీనివాస్2) పిట్టల స్వరూప,ముఖ్య సలహాదారులుగా ఎండి బాబా, 2) జంగ మహేందర్ యాదవ్, 3) బొమ్మగాని సతీష్ గౌడ్, అధ్యక్షులుగా: అమరపల్లి మల్లేశం, ఉపాధ్యక్షులుగా అర్ధవెల్లి రాము,2) మద్దునాల మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా కంసాని ఎల్లయ్య, కోశాధికారిగా: గుమ్మడి శివకృష్ణ, ప్రచార కార్యదర్శిగా రాచమల్ల సత్యనారాయణ, ఎండీ రఫ్ఫీ ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులుగా 1) దేవి జనార్ధన్,2) బొల్లి స్వామి 3) కాడే సూర్యనారాయణ, 4) పాలకుర్తి రాజేశం గౌడ్, 5) దేవి రాజలింగయ్య, 6) జాడి రాజన్న, 7) సుంచు మల్లేశం,తదితరులు వ్యవహరించారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్134 వ జయంతి ఉత్సవ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



ధర్మారం,ఏప్రిల్ 08(క్రాంతిన్యూస్ ):మంగళవారం రోజున ధర్మారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మండలంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాలకు చెందిన నాయకుల సమక్షంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతి ఉత్సవ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

గౌరవ అధ్యక్షులుగా కాడే సూర్యనారాయణ. ముఖ్య సలహాదారులుగా పాలకుర్తి రాజేశం గౌడ్, జాడి రాజన్న,అధ్యక్షునిగా: దేవి కిషోర్. ఉపాధ్యక్షులుగా 1) ఎండి అశ్వు, 2)రాగుల మల్లేశం,ప్రధాన కార్యదర్శిగా కరేటి వేణు,కోశాధికారిగా దేవి వంశీకృష్ణ, 2) గాజుల లక్ష్మణ్,ప్రచార కార్యదర్శిగా బెక్కం సంతోష్,సంయుక్త కార్యదర్శిగా కనగర్తి ప్రసాద్, కార్యదర్శిగా శనిగారపు రవికుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారులుగా దేవి జనార్ధన్,బొల్లి స్వామి, కాడే సూర్యనారాయణ, పాలకుర్తి రాజేశం గౌడ్, దేవి రాజలింగు, జాడి రాజన్న, సుంచు మల్లేశం, వ్యవహరించారు.


# ఆడియోలో అధునాతన పరిజ్ఞానం - ప్రొఫెసర్ బ్రాండెన్ బర్గ్




పటాన్ చెరు,ఏప్రిల్ 08(క్రాంతిన్యూస్ ):ప్రపంచ ప్రఖ్యాత ఆడియో టెక్నాలజీ మార్గదర్శకుడు బ్రాండెన్ బర్గ్ ల్యాబ్స్ జీఎంబీహెచ్ ముఖ్య కార్యనిర్వహణాధికారి,జర్మనీలోని ఇల్మెనావ్ టెక్నికల్ విశ్వవిద్యాలయ సీనియర్ ప్రొఫెసర్ కార్ల్ హీన్జ్ బ్రాండెన్ బర్గ్, 'ఆడియో, అకౌస్టిక్సు సిగ్నల్ ప్రాసెసింగ్ యొక్క అనువర్తనాలు' అనే అంశంపై ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఆడియో రంగంలో చోటుచేసుకుంటున్న అధునాతన పరిజ్ఞానంపై లోతైన అవగాహన కల్పించారు. హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగం (ఈఈసీఈ) మంగళవారం సిగ్నల్ ప్రాసెసింగ్, అంతర్జాతీయ కెరీర్ అభివృద్ధి రంగాల విశిష్ట వక్తలతో నిపుణుల ఉపన్యాసాల శ్రేణిని నిర్వహించింది.ఆడియో కోడింగ్ పేరొందిన ప్రొఫెసర్ బ్రాండెన్ బర్గ్, ఓకియానోస్ ప్రో, పార్టీ వంటి అత్యాధునిక సాంకేతికతలపై లోతైన అవగాహన కల్పించారు. లీనమయ్యే ఆడియో అనుభవాల భవిష్యత్తు పథం గురించి విహంగ వీక్షణం చేశారు.రూమ్ అకౌస్టిక్స్ ఇంటిగ్రేషన్, రెండరింగ్ టెక్నిక్ పురోగతి, వాటిని వ్యక్తిగతీకరించడం గురించి చెప్పారు. 2026 నాటికి క్యూ4లో ప్రారంభించే అవకాశం ఉన్న బిల్ట్-ఇన్ హెడ్-ట్రాకింగ్ సెన్సార్ లతో కూడిన కొత్త హెడ్ ఫోన్ ఉత్పత్తి కోసం పరిణామం, శ్రవణ అవగాహనలో పురోగతి, మ్యూజిక్ ఇన్ఫర్మేషన్ రిట్రీవల్ (ఎంఐఆర్), స్పేషియల్ ఆడియో, హెడ్ ఫోన్ ఆధారిత లిజనింగ్ టెక్నాలజీల వంటి ఉద్భవిస్తున్న ధోరణులను ప్రొఫెసర్ బ్రాండెన్ బర్గ్ వివరించారు. ఎంపీ3 ఫార్మాట్ కీలక ఆవిష్కర్తలలో ఒకరిగా ప్రణాళికలను కూడా ఆయన వెల్లడించారు. ఆయనతో పాటు న్యూఢిల్లీలోని సెరాఫిమ్ కమ్యూనికేషన్స్ ఎల్ఎల్పీ వ్యవస్థాపకురాలు, ముఖ్య కార్యనిర్వహణాధికారి సునందరావు-ఎర్డెమ్, 'జర్మనీలో వృత్తిపరమైన అవకాశాలు' అనే అంశంపై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. యువ ఇంజనీర్లకు ప్రపంచ కెరీర్ అవకాశాలను, ముఖ్యంగా జర్మన్ ఆవిష్కరణ, సాంకేతిక పర్యావరణ వ్యవస్థలో అన్వేషించడానికి మార్గాలను ఆమె ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ చర్చలు ఆకర్షణీయమైన ప్రశ్నోత్తరాల కార్యక్రమంతో ముగిశాయి. అతిథులిద్దరూ విద్యార్థుల ప్రశ్నలకు తగిన జవాబులిచ్చి ఆకట్టుకున్నారు.

తొలుత, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ రామశాస్త్రి వేదాల ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి, అతిథులను సత్కరించారు. ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి అతిథులను స్వాగతించి, విద్యార్థులకు పరిచయం చేశారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ చేపూరి అఖిలేష్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈఈసీఈ ప్రొఫెసర్ టి.త్రినాథరావు వందన సమర్పణ చేశారు.

అంతర్జాతీయ సహకారాలను పెంపొందించడంతో పాటు సాంకేతిక, వృత్తిపరమైన వృద్ధిలో అత్యాధునిక పరిణామాలకు విద్యార్థులకు తెలియజేయడం ద్వారా ఈఈసీఈ విభాగం విద్యా నైపుణ్యానికి తన నిబద్ధతను కొనసాగిస్తోంది.






## పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం.



**రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ములుగు ,ఏప్రిల్ 08(క్రాంతిన్యూస్ ):అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటల వివరాలను సేకరిస్తున్నామని, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం మంగపేట మండలం నర్సింహసాగర్ గ్రామంలో అకాల వడగళ్ల వాన కారణంగా దెబ్బతిన్న పంటలను అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నష్టపోయిన రైతులను నష్టపోయిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ నష్టపరిహారం అందే విషయంలో రైతులు ఎవరు ఆందోళన చెందావద్దని, దెబ్బతిన్న పంటల వివరాలను సేకరించి వెంటనే తమకు అందజేయాలని సంబంధిత వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతిన్న పంటల వివరాలను అందచేయాలని ఆదేశించడం జరిగిందని, నష్టపోయిన రైతుల వివరాలను సేకరిస్తున్నామని వివరించారు.అనంతరం మల్లూరు లోని శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామీ దేవాలయంను కలెక్టర్ సందర్శించి, మే నెలలో జరుగనున్న బ్రహ్మోత్సవాలకు కావలసిన ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వర్ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దాం

**ఎంసీపీఐ(యూ) పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుమారస్వామి, జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య.**

ములుగు ,,ఏప్రిల్ 08(క్రాంతిన్యూస్ ): పేదరిక నిర్మూలన, సమానత్వం కోసం ఉద్యమించి ప్రాణ త్యాగం చేసిన ఎంసీపీఐ(యూ) నేత కామ్రేడ్ ఎండి. సర్వర్ ఆశయాలతో పాటు ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దామని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య అన్నారు,

పీడిత ప్రజల అభ్యున్నతికై పోరాడిన ఉద్యమనేత కామ్రేడ్ ఎండి సర్వర్ 38వ వర్ధంతి సందర్భంగా మంగళవారం రామచంద్రపురం గ్రామంలో ఆయన స్మారక స్థూపం వద్ద ఎంసీపీఐ(యూ) పార్టీ నేతలు,కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కలిసి, జెండా ఎగరవేసి, పూలమాలలతో ఘన నివాళు లర్పించారు,

అనంతరం కుమారస్వామి, చంద్రయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాల, సాయుధ రైతాంగ ప్రజల కోసం త్యాగధనుడు యం.డి. సర్వర్ చేసిన సేవలు మరువలేనివని, పేదరిక నిర్మూలనకు కోసం నిరంతరం ఉద్యమించిన సర్వర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చిరస్మరీనీయులుగా నిలిచారని వారు అన్నారు,



ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు దొంతి రాంరెడ్డి, దొంతి ప్రతాప్ రెడ్డి, బేతి రాజిరెడ్డి,సాయిరెడ్డి,రాస రాజన్న,మామిడిశెట్టి చిన్న మల్లయ్య, వద్దూరి వెంకన్న, గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

# మామిడి పండు తిన్న వెంటనే నీళ్లు తాగితే ఏమవుతుంది

హెల్త్ న్యూస్ , ఏప్రిల్ 08(క్రాంతిన్యూస్ ): సీజనల్ ఫ్రూట్స్ లో మామిడి చాలా స్పెషల్. వేసవిలో వచ్చే ఈ పండ్ల కోసం చాలా మంది ఎదురు చూస్తుంటారు. దాదాపు రెండు మూడు నెలల పాటు మామిడ పండ్లకు గిరాకీ విపరీతంగా ఉంటుంది. ఇందులో పోషక విలువలు మెండుగా ఉంటాయి. సులువుగా జీర్ణమయ్యేలా చేసే



ఎంజైమ్స్ ని విడుదల చేస్తాయి మామిడి పండ్లు. అంతే కాదు. వీటిలో ఫైబర్ ఎక్కువగా ఉండడం వల్ల మలబద్ధకం, బ్లడ్ షుగర్ లెవెల్స్ కంట్రోల్ లోకి వచ్చేస్తాయి. విటమిన్ ఎ తో పాటు విటమిన్ సి కూడా పుష్కలంగా ఉంటుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ మొటిమలు, డార్క్ స్పాట్స్ సమస్యల్ని పోగొడతాయి. ఇలా ఎన్నో లాభాలున్నాయి కాబట్టే మామిడిని పండ్లకు రారాజు అని పిలుస్తారు. వీటిలో ఎన్నో రకాలు మార్కెట్ లో అందుబాటులో ఉంటున్నాయి. ఆయా రకాన్ని బట్టి ధర ఉంటుంది. వేసవిలో రోజుకో మామిడి తింటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వీటిలో ఉండే పొటాషియం గుండె ఆరోగ్యాన్నీ కాపాడుతుంది. అయితే..వీటిలో కార్బొహైడ్రేట్స్ ఎక్కువగా ఉంటాయి. అందుకే పరిమితంగా వీటిని తినాలని వైద్యులు సూచిస్తున్నారు. దీంతో పాటు మామిడి పండ్లకు సంబంధించి మరి కొన్ని సూచనలూ చేస్తున్నారు.

### తిన్న వెంటనే నీళ్లు తాగుతున్నారా..

మామిడి పండ్లు తినడం మంచిదే . అయితే..ఆ సమయంలో కొన్ని జాగ్రత్తలు పాటిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదు. సాధారణంగా మామిడి పండ్లు తిన్నాక కాసేపటికే దాహం వేస్తుంది. దీని వెనకాల ఓ సైంటిఫిక్ రీజన్ ఉంది. మామిడ పండ్లలో చక్కెర స్థాయి ఎక్కువగా ఉంటుంది. ఈ షుగర్..శరీరంలోని నీటిని పీల్చేస్తుంది. ఆ చక్కెర కరిగేంత వరకూ అలా నీటిని గ్రహిస్తుంది. ఫలితంగానే బాడీ డీహైడ్రేషన్ కి గురవుతుంది. అందుకే వెంటనే దాహం వేస్తుంది. కొన్ని సార్లు మామిడి పండ్లు తిన్నప్పుడు నాలుకపై అసౌకర్యంగా అనిపిస్తుంది. ఇచింగ్ వచ్చినట్టుగా అనిపిస్తుంది. వెంటనే నీళ్లు తాగాలి అనిపించడానికి మరో కారణం ఇది.
అయితే..మామిడి పండ్లు తిన్న వెంటనే నీళ్లు తాగితే ఇబ్బందులు ఎదురవుతాయని చెబుతుంటారు. దీనిపై రకరకాల అభిప్రాయాలున్నాయి. ఇది సైంటిఫిక్ గా కరెక్ట్ కాదని కొందరు చెబుతుంటే..మరి కొందరు ఇందులో నిజముందని అంటున్నారు. అయితే..జనరల్ గా మనం ఏ ఆహారం తీసుకున్నా సరే దాన్ని జీర్ణం చేసేందుకు వీలుగా పొట్టలో జఠరాగ్ని ఉంటుంది. ఈ వేడి ఆహారాన్ని జీర్ణం చేసేస్తుంది. ఏది తిన్నా సరే వెంటనే నీళ్లు తాగితే ఈ అగ్ని చల్లారిపోయి అరుగుదుల ఆలస్యమవుతుంది. అలాంటి సమయంలోనే అజీర్తి లాంటి సమస్యలు వస్తాయి. పండ్ల విషయంలోనూ ఇంతే అంటున్నారు కొందరు నిపుణులు.

### ఎందుకు తాగకూడదంటే..

సాధారణంగా పండ్లలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. వాటిని తిన్నప్పుడు బాడీ హైడ్రేట్ అవుతుంది. అప్పటికే శరీరంలో తగిన మోతాదులో నీటి శాతం ఉంటుంది. మళ్లీ పండ్లు తిన్న వెంటనే నీళ్లు తాగడం వల్ల బాడీలో నీటి శాతం పెరిగిపోతుంది. ఇది కొన్ని రకాల అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. ఆహారాన్ని జీర్ణం చేసే ఎంజైమ్స్ ని ఈ నీళ్లు డైల్యూట్ చేసేస్తాయి. అంతే కాదు. గ్యాస్ట్రిక్ యాసిడ్స్ నీ కరిగించేస్తాయి. ఫలితంగా పండు సరైన విధంగా అరగక అలాగే ఉండిపోతుంది. ఆ సమయంలో జీర్ణ వ్యవస్థపై మరింత ఒత్తిడి పడుతుంది. పదేపదే త్రేన్పులు రావడం, కడుపులో మంట లాంటివి మొదలవుతాయి.
మామిడి పండ్లలో ఉండే షుగర్ కరిగిపోయే విధంగా పొట్ట లోపల ఎంజైమ్స్ విడుదలవుతాయి. నీళ్లు తాగితే ఇవి డైల్యూట్ అయిపోయి..కార్బన్ డయాక్సైడ్ ని ఉత్పత్తి చేస్తాయి. ఇది గ్యాస్ కి దారి తీస్తుంది. ముఖ్యంగా తీపిగా ఉండే మామిడి పండ్లు తిన్నప్పుడు వెంటనే నీళ్లు తాగడం ఆరోగ్యానికి మంచిది కాదు. దాహంగా అనిపించినా కూడా నీళ్లు తాగకుండా ఉంటేనే పండు త్వరగా జీర్ణమవుతుంది. లేదంటే జీర్ణ వ్యవస్థపై ఒత్తిడి పడుతుంది. కొన్ని సార్లు ఇది డయేరియాకి కూడా దారి తీస్తుందని చెబుతున్నారు కొంత మంది వైద్యులు. అందుకే..మామిడి పండు తిన్నాక కనీసం అరగంట పాటు ఆగి అప్పుడు నీళ్లు తీసుకోవడం మంచిది. ఒకవేళ మరీ దాహంగా అనిపిస్తే రెండు మూడు సిప్ లు తాగి అరగంట తరవాతే నీళ్లు తాగాలి.

### అజీర్తి సమస్యలు

ఆహారం సరైన విధంగా జీర్ణం కావాలంటే పీహెచ్ లెవెల్ సరిగ్గా ఉండాలి. సాధారణంగా ఆహారాన్ని జీర్ణం చేసే యాసిడ్స్ పీహెచ్ 1.5 నుంచి 3.5 శాతం వరకూ ఉంటుంది. మామిడి పండ్లు తిన్న వెంటనే నీళ్లు తాగడం వల్ల ఈ పీహెచ్ లెవెల్ కూడా ఒక్కసారిగా తగ్గిపోతుంది. ఆ మేరకు యాసిడ్ తగ్గిపోయి కడుపు నొప్పి, అజీర్తి లాంటి సమస్యలు తలెత్తుతాయి. నీటి శాతం ఎక్కువ కావడం వల్ల కొన్ని సార్లు విరేచనాలు అయ్యే ప్రమాదం కూడా ఉంటుంది. మామిడి పండ్లతో పాటు ఆరెంజ్, పుచ్చకాయ, బొప్పాయి, పైనాపిల్ లాంటి పండ్లు తిన్న తరవాత నీళ్లు తాగినా ఇలాంటి ఇబ్బందులే ఎదురయ్యే అవకాశముంది.

# కిడ్నీలో రాళ్లను చూర్ణం చేసే శక్తివంతమైన మజ్జిగ..!

హెల్త్ న్యూస్ , ఏప్రిల్ 08(క్రాంతిన్యూస్ ): కిడ్నీలో రాళ్ళు పరిమాణం, ఆకారంలో మారుతూ ఉంటాయి. ఇసుక రేణువు అంత చిన్నవిగా లేదా గోల్ఫ్ బాల్ అంత పెద్దగా కూడా ఉండొచ్చు. మీ శరీరం నుండి కిడ్నీ రాయిని తొలగించకపోతే, అది పెరుగుతూనే ఉంటుంది. కొన్నిసార్లు మూత్రపిండాలు రక్తం నుండి ఉప్పు, నీరు, పొటాషియం, ఆమ్లం, నైట్రోజన్ వంటి వ్యర్థ ఉత్పత్తులను ఫిల్టర్ చేయలేకపోతాయి. అప్పుడు ఈ పదార్థాలు పేరుకుపోయి మూత్రపిండాలలో స్ఫటికాలను ఏర్పరుస్తాయి. ఈ స్ఫటికాలు కిడ్నీ స్టోన్ అనే ఘన పదార్థంగా మారుతాయి. మజ్జిగలో కాల్షియం, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. తక్కువ కొవ్వు ఉన్న మజ్జిగలో లాక్టిక్ యాసిడ్ అనే మంచి బ్యాక్టీరియా ఉంటుంది. మజ్జిగను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారు భోజనానికి ముందు మజ్జిగ తాగడం చాలా ప్రయోజనకరం అంటున్నారు నిపుణులు.





భోజనానికి ముందు మజ్జిగ తాగడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు విచ్ఛిన్నమై శరీరం నుండి బయటకు పోతాయి. కానీ మజ్జిగలో చిటికెడు ఇంగువా కలుపుకుని తీసుకుంటే అనుకున్న ఫలితం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇంగువను మజ్జిగలో కలిపి తాగితే, ఎంత పెద్ద కిడ్నీ రాయి అయినా అది విరిగిపోయి మూత్రం ద్వారా బయటకు వెళు తుంది. ఈ పానీయం మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా ఉత్తమమైనదిగా నిపుణులు చెబుతున్నారు.
భోజనం తర్వాత చిటికెడు ఇంగువను మజ్జిగలో కలిపి తీసుకుంటే కడుపు ఉబ్బరం తగ్గుతుంది. తొందరగా జీర్ణమవుతుంది. కడుపులో ఏర్పడే అజీర్తి, ఎసిడిటీ వంటి సమస్యలను తగ్గించడానికి మజ్జిగ సహాయపడుతుంది. ఈ సమస్యలతో బాధపడేవారు మజ్జిగలో జీలకర్ర, ఇంగువ, సైంధవ లవణం కలిపి తీసుకున్నట్లయితే ఉదర సమస్యలు తగ్గుతాయి. అలాగే పరగడుపున మజ్జిగ తాగితే జీర్ణ సమస్యలు దూరమవుతాయి.

# టాయిలెట్‌లో కంటే బెడ్‌రూమ్‌లోనే ప్రమాదకరమైన బ్యాక్టీరియా

హెల్త్ న్యూస్ , ఏప్రిల్ 08(క్రాంతిన్యూస్ ): మనం ఆరోగ్యంగా ఉండాలంటే సరైన ఆహారం తీసుకోవడమే కాదు ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవడం చాలా అవసరం. ఈ క్రమంలోనే మెజార్టీ పీపుల్ డైలీ ఇంటిని శుభ్రం చేస్తుంటారు. కానీ, కొన్ని వస్తువులు, ప్రదేశాలను మాత్రం అప్పుడప్పుడు మాత్రమే క్లీన్ చేస్తుంటారు. తద్వారా వాటిపై దుమ్ము, ధూళి చేరి మురికిగా కనిపిస్తుంటాయి. అలాంటి వాటిల్లో పరుపులు, బెడ్ షీట్లు, దిండు కవర్లు ముందు వరుసలో ఉంటాయి. మీరు కూడా బెడ్‌రూమ్‌లోని ఈ వస్తువుల క్లీనింగ్ విషయంలో నిర్లక్ష్యంగా ఉంటున్నారా? అయితే, అలర్ట్ కావాల్సిందే అంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఇటీవల ఓ స్వచ్ఛంద సంస్థ జరిపిన అధ్యయనంలో టాయిలెట్ సీటు మీద కంటే పడకగదిలోని దిండు కవర్లపై ఎక్కువ బ్యాక్టీరియా పేరుకుపోయి ఉంటుందని వెల్లడైంది.



అమెరికాకు చెందిన “నేషనల్ స్లీప్ ఫౌండేషన్” అనే స్వచ్ఛంద సంస్థ జరిపిన ఈ రీసెర్చ్‌లో అనేక ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆ పరిశోధన నివేదిక ప్రకారం, దాదాపు ఒక వారం రోజులు ఉతకని దిండు కవర్లు టాయిలెట్ సీటు కంటే ఎక్కువ బ్యాక్టీరియాను కలిగి ఉంటాయి. బెడ్‌షీట్స్, దుప్పట్లు, దిండు కవర్లు వంటివి క్రమం తప్పకుండా శుభ్రం చేయకపోతే వాటిపై బ్యాక్టీరియా ప్రమాదకర స్థాయిలో పేరుకుపోతుందని కనుగొన్నారు. నాలుగు వారాల పాటు వాటిని క్లీన్ చేయకుండా ఉంచితే ప్రతి చదరపు అంగుళంలో మిలియన్ల కొద్దీ బ్యాక్టీరియా యూనిట్లు ఫామ్ అవుతాయని నివేదికలో పేర్కొన్నారు.
మీ దిండు కవర్ వారం రోజులు వాడిన తర్వాత దాని మీద **17,000** కంటే ఎక్కువ బ్యాక్టీరియా పేరుకుపోతుందని సంస్థ తన నివేదికలో పేర్కొంది. దాన్ని అలాగే నెల పాటు క్లీన్ చేయకుండా వదిలేస్తే ప్రతి చదరపు అంగుళంలో **3** నుంచి **5** మిలియన్ల వరకు బ్యాక్టీరియా వచ్చి చేరుతుందట .
ఇలా దిండు కవర్లపై పేరుకుపోయే బ్యాక్టీరియాలలో గ్రామ్ పాజిటివ్ రాడ్, గ్రామ్ నెగిటివ్ రాడ్, బాసిల్లి, గ్రామ్ పాజిటివ్ కోకి వంటి వివిధ రకాలైన బ్యాక్టీరియా వచ్చి చేరుతుందని కనుగొన్నారు. వీటిల్లో కొన్ని అంతగా హాని కలిగించనప్పటికీ మరికొన్ని మాత్రం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపవచ్చుని చెబుతున్నారు నిపుణులు.
ముఖ్యంగా అపరిశుభ్రమైన దిండు కవర్లపై నిద్రించడం వల్ల వాటిపై పేరుకుపోయిన బ్యాక్టీరియాలు, ఫంగస్ వంటివి వివిధ ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. మొటిమలు, స్కిన్ రాషెస్, ఇతర చర్మ సంబంధిత సమస్యలు తలెత్తుతాయంటున్నారు నిపుణులు. అంతేకాదు, శుభ్రంగా లేని దిండ్లను వాడడం ద్వారా తామర, గజ్జి వంటి ఫంగల్ ఇన్ఫెక్షన్లు వచ్చే ఛాన్స్ లేకపోలేదంటున్నారు. అలాగే, శ్వాసకోశ సమస్యలను కలిగించవచ్చని చెబుతున్నారు. ప్రధానంగా అపరిశుభ్ర దిండు కవర్లు, బెడ్‌షీట్లతో ఆస్తమా వంటి సమస్యలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంటుందంటున్నారు.
దిండు కవర్లు, దుప్పట్లను శుభ్రంగా ఉంచుకోకపోవడం వల్ల నిద్ర సమస్యలు రావొచ్చు. కాబట్టి, పిల్లో కవర్లు, బెడ్‌షీట్స్‌ని ఎప్పటికప్పుడు క్లీన్ చేసుకొని యూజ్ చేయడం మంచిదని సూచిస్తున్నారు నిపుణులు.

# ప్రతిష్టాత్మక అవార్డు రేసులో శ్రేయస్ అయ్యర్

స్పోర్ట్స్ న్యూస్ , ఏప్రిల్ 08(క్రాంతిన్యూస్ ): 2025 మార్చి నెలకు గానూ ప్లేయర్ ఆఫ్ ద మంత్ నామినీస్ పేర్లను ఐసీసీ ఇవాళ (ఏప్రిల్ 8) ప్రకటించింది. పురుషుల విభాగానికి సంబంధించి ఈ అవార్డు రేసులో జేకబ్ డఫీ (న్యూజిలాండ్), రచిన్ రవీంద్ర (న్యూజిలాండ్), శ్రేయస్ అయ్యర్ (భారత్) ఉన్నారు. మహిళల విభాగంలో ఈ అవార్డు కోసం చేతన ప్రసాద్ (యూఎస్ఏ), జార్జియా వాల్ (ఆస్ట్రేలియా), అన్నాబెల్ సదర్ల్యాండ్ (ఆస్ట్రేలియా) పోటీ పడుతున్నారు.



స్వతంత్ర ఐసీసీ ఓటింగ్ అకాడమీ మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు తమ ఓట్ల ద్వారా విజేతలను నిర్ణయిస్తారు. విజేతల పేర్లు వచ్చే వారం ప్రకటిస్తారు.

జేకబ్ డఫీ– మార్చి నెలలో న్యూజిలాండ్ పేసర్ జేకబ్ డఫీ స్వదేశంలో పాకిస్తాన్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో విశేషంగా రాణించాడు. ఈ సిరీస్‌లో అతను రెండు 4 వికెట్ల ప్రదర్శనలు సహా 13 వికెట్లు తీసి లీడింగ్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. ఈ ప్రదర్శనల కారణంగా ఢఫీ ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ స్థానానికి ఎగబాకాడు. డఫీ చెలరేగడంతో పాక్‌తో సిరీస్‌ను కివీస్ 4-1 తేడాతో గెలుచుకుంది.

పాక్‌తో మార్చిలోనే జరిగిన తొలి వన్డేలోనూ డఫీ రాణించాడు. ఆ మ్యాచ్‌లో అతను రెండు వికెట్లు తీశాడు. మొత్తంగా డఫీ మార్చిలో 6 మ్యాచ్‌ల్లో 15 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డును నామినేట్ అయ్యాడు.

రచిన్ రవీంద్ర విషయానికొస్తే.. ఈ కివీస్ స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ మార్చి నెలలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో 3 వన్డేలు ఆడి 50.33 సగటున 151 పరుగులు చేశాడు. అలాగే 4.66 ఎకానమీ రేట్‌తో 3 వికెట్లు తీశాడు. రచిన్ ఈ టోర్నీ సెమీఫైనల్లో సౌతాఫ్రికాపై సెంచరీ (108) చేశాడు. ఈ టోర్నీలో రచిన్‌కు ఇది రెండో సెంచరీ. అంతకుముందు ఫిబ్రవరిలో రచిన్ మరో సెంచరీ చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో న్యూజిలాండ్ ఫైనల్ వరకు చేరి తుది సమరంలో భారత్ చేతిలో ఓటమిపాలైంది.

శ్రేయస్ అయ్యర్– శ్రేయస్ మార్చి నెలలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో విశేషంగా రాణించాడు. శ్రేయస్ ఈ నెలలో ఆడిన 3 మ్యాచ్‌ల్లో 57.33 సగటున 172 పరుగులు చేశాడు. ఈ టోర్నీలో శ్రేయస్ భారత్ తరఫున లీడింగ్ రన్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ టోర్నీలో భారత్ విజేతగా నిలవడంలో శ్రేయస్ కీలకపాత్ర పోషించాడు. న్యూజిలాండ్‌తో జరిగిన గ్రూప్ మ్యాచ్‌లో 79 పరుగులు చేసిన శ్రేయస్.. సెమీస్‌లో ఆసీస్‌పై 45, ఫైనల్లో న్యూజిలాండ్‌పై 48 పరుగులు చేశాడు. ఈ టోర్నీలో శ్రేయస్ మిడిలార్డర్‌లో ఇతర ఆటగాళ్లతో కలిసి విలువైన భాగస్వామ్యాలు నెలకొల్పాడు.

# ఆ క్రికెట్ రూల్ మారాలి: హనుమ విహారి పోస్టు వైరల్

స్పోర్ట్స్ న్యూస్ , ఏప్రిల్ 08(క్రాంతిన్యూస్ ): తెలుగు క్రికెటర్ హనుమ విహారి సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. క్రికెట్ రూల్స్‌లో మార్పులు చేయాల్సిన అవసరం ఉందనేది ఆ పోస్టు సారాంశం. ఇంతకీ హనుమ విహారి ఏం పోస్టు పెట్టారు? ఎందుకు డిబేట్‌గా మారనుందనేది తెలుసుకుందాం.



వాంఖడే వేదికగా ముంబయి ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే. ముంబయిపై ఆర్సీబీ 12 పరుగులతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన బెంగళూరు 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. కోహ్లీ (67), రజత్ పటీదార్ (64), జితేశ్ శర్మ (40*), దేవదత్ పడిక్కల్ (37) రాణించారు. 150లోపే నాలుగు వికెట్లు కోల్పోయిన ఆర్సీబీ ఇన్నింగ్స్‌ను రజత్‌తో కలిసి జితేశ్ ముందుకుతీసుకెళ్లాడు. కేవలం 19 బంతుల్లోనే 40 పరుగులు చేశాడు. ఆర్సీబీ ఇన్నింగ్స్ చివరి ఓవర్‌ను ముంబయి బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా వేశాడు. ఈ ఓవర్‌లో జితేశ్ ఐదో బంతికి సిక్స్ కొట్టాడు. ఇక చివరి బంతిని యార్కర్ సంధించాడు. ఎల్బీ కోసం అప్పీలు చేయగా.. అంపైర్ ఔట్ ఇచ్చాడు. ఆ వెంటనే బ్యాటర్లు పరుగు తీశారు. డీఆర్ఎస్ తీసుకోగా.. సమీక్షలో నాటౌట్‌గా తేలింది. అయితే, అప్పటికే బంతి డెడ్‌బాల్‌గా ప్రకటించడంతో.. పరుగు తీసినా దానిని కౌంట్ చేయలేదు. ఇప్పుడు దానిపైనే హనుమ విహారి స్పందించాడు. నాటౌట్ ఇచ్చినప్పుడు అప్పటికే పరుగు తీస్తే దానిని లెక్కలోకి పరిగణించాలని వ్యాఖ్యానించాడు.

"క్రికెట్‌లో ఓ రూల్‌ను మార్చాల్సిన అవసరం ఉంది. ఆర్సీబీ ఇన్నింగ్స్ చివరి బంతికి జితేశ్ శర్మ ఔట్ ప్రకటించారు. అతడు రివ్యూ తీసుకున్నాడు. అంపైర్ తన నిర్ణయాన్ని మార్చుకున్నాడు. ఆఫ్‌స్టంప్ ఆవల బంతి పడటంతో సమీక్షలో ఔట్ ఇవ్వలేదు. అయితే, ఇక్కడ సమస్య ఏంటంటే.. బ్యాటర్లు తీసిన రన్‌ను కౌంట్ చేయలేదు. ఒకవేళ అంపైర్ నాటౌట్ ఇచ్చి ఉంటే అప్పుడు పరుగును లెక్కలోకి తీసుకొనేవారు. ఇప్పుడీ మ్యాచ్‌లో ప్రభావం చూపించలేదు. అదే రెండో ఇన్నింగ్స్‌లో ఒక్క బంతికి రెండు పరుగులు అవసరమైనప్పుడు ఇలాంటి పరిస్థితి ఎదురైఉంటే ఏం చేసేవారు. అందుకే, ఈ నిబంధనల్లో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉంది" అని విహారి పోస్టు పెట్టాడు.

# రజత్ - కోహ్లీ సారథ్యంలో వ్యత్యాసమదే: సునీల్ గావస్కర్

స్పోర్ట్స్ న్యూస్ , ఏప్రిల్ 08(క్రాంతిన్యూస్ ): గత 17 సీజన్ల నుంచి ఐపీఎల్ వచ్చిందంటే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అభిమానుల నుంచి ప్రతిధ్వనించే మాట 'ఈసారి మనదే కప్'. కానీ, వారి ఆశలను వమ్ము చేస్తూనే వచ్చింది. విరాట్ కోహ్లీ, ఫాఫ్ డుప్లెసిస్ సారథ్యంలో విజేతగా నిలవలేకపోయింది. ప్రస్తుత ఐపీఎల్ 2025 సీజన్‌లో మాత్రం రజత్ పటీదార్‌కు నాయకత్వ బాధ్యతలను అప్పగించింది. దీంతో ఎప్పటిలానే ఆ జట్టు అభిమానులు కప్‌పై ఆశలు వదిలేసుకొన్నారు. కానీ, పటీదార్ సారథ్యంలో ఆర్సీబీ దూకుడు ప్రదర్శిస్తోంది. కెప్టెన్ రజత్‌తోపాటు విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్, జితేశ్ శర్మ, ఫిల్ సాల్ట్ ఫామ్‌తో పాయింట్ల పట్టికలో టాప్-4లో కొనసాగుతోంది. ఈక్రమంలో విరాట్ కోహ్లీ - రజత్ పటీదార్ సారథ్యంలోని వ్యత్యాసం ఏంటనేది క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ విశ్లేషించాడు.



"పటీదార్ నాయకత్వ బాధ్యతలను స్వేచ్ఛగా నిర్వర్తిస్తున్నాడు. పదిహేడేళ్లుగా ఒక్క టైటిల్ లేకుండా ఆర్సీబీ కొనసాగుతోంది. ఇప్పుడు తమ జట్టు విజేతగా నిలవాలంటే ఏం చేయాలో అర్థమైంది. రిలాక్స్‌గా ఉంటూ రజత్ జట్టును నడిపిస్తున్నాడు. ప్రశాంతంగా ఉండే సారథి. ఈ విషయంలో కోహ్లీ కాస్త అగ్రెసివ్‌గా ఉండేవాడు. ఈసారి ఇతర క్రికెటర్లూ ముందడుగు వేసి తమ అనుభవంతో జట్టు విజయాల్లో భాగస్వాములు అవుతున్నారు. దీనివెనక మేనేజ్‌మెంట్ మద్దతు చాలానే ఉంది. గత సీజన్‌తో పోలిస్తే ఇప్పటికే విరాట్ కోహ్లీ ఆటతీరులో చాలా మార్పు వచ్చింది. లాఫ్టెడ్ షాట్లు కొట్టడంతో కోహ్లీ మరింత ప్రమాదకరంగా మారాడు. తొలి బంతి నుంచే రిస్క్ తీసుకొనేందుకు ప్రయత్నించడం అభినందనీయం. దినేశ్ కార్తిక్ మెంటార్‌గా ఉంటూ యువ క్రికెటర్లతో నిరంతరం మాట్లాడటం.. వారిలో ఉత్సాహం నింపడం బాగుంది. ఇలాంటి వాతావరణం ఉండటం రజత్‌కు కలిసొచ్చింది" అని గావస్కర్ వెల్లడించాడు. స్లో ఓవర్ రేట్ కారణంగా రజత్‌కు ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ రూ.12 లక్షలు జరిమానాగా విధించింది.

రోహిత్ ఇంకాస్త..

"పవర్ ప్లేలో వికెట్లు పడితే ఏ జట్టుకైనా పుంజుకోవడం కష్టమే. రోహిత్ శర్మ వంటి బ్యాటర్ త్వరగా పెవిలియన్‌కు చేరితే లక్ష్య ఛేదనలో కఠినంగా మారుతుంది. అతడి షాట్ సెలక్షన్‌లో జాగ్రత్తలు తీసుకోవాలి. తొలి ఆరు ఓవర్లలో దూకుడుగా ఉంటూ పరుగులు రాబట్టాల్సి ఉంటుంది. అలాంటప్పుడు రిస్క్ షాట్లను ఆడాలి. అయితే, ప్రతిసారి కూడా వర్కౌట్ కాదు. జస్‌ప్రీత్ బుమ్రా మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టడం బాగుంది. నిలకడగా 140ం కి.మీ.ల వేగంతో బంతులేస్తున్నాడు. ఇలాగే కొనసాగితే కొన్ని మ్యాచుల అనంతరం 150 కి.మీ.ల వేగంతో బౌలింగ్ చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదు" అని సునీల్ గావస్కర్ వ్యాఖ్యానించాడు.

# టీ20లో పాండ్యా వరుస రికార్డులు.. భారత్ నుంచి ఒకేఒక్కడు

స్పోర్ట్స్ న్యూస్ , ఏప్రిల్ 08(క్రాంతిన్యూస్ ): ఐపీఎల్ 18వ సీజన్‌లో హార్దిక్ పాండ్యా ఆల్‌రౌండర్ షోతో అదరగొడుతున్నాడు. బ్యాటుతో, బంతితో విధ్వంసం సృష్టిస్తూ వరుసగా రికార్డులు నెలకొల్పుతున్నాడు. మొన్నటికి మొన్న 5 వికెట్లు తీసి టీ20ల్లో అత్యుత్తమ గణాంకాలు నమోదు చేసిన పాండ్యా.. ఈసారి ఆల్‌రౌండర్ విభాగంలో చెక్కుచెదరని రికార్డు సాధించాడు. పొట్టి క్రికెట్‌లో 5వేల పరుగులు బాదడమే కాకుండా 200లకు పైగా వికెట్లు పడగొట్టాడీ ముంబై ఇండియన్స్ సారథి. తద్వారా ఈ ఘనతకు చేరువైన తొలి భారత క్రికెటర్‌గా గుర్తింపు సాధించాడు పాండ్యా.



వాంఖడేలో రాయల్ ఛాలెంజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పాండ్యా రెచ్చిపోయాడు. తొలుత బంతితో విజృంభించిన అతడు ఒకే ఓవర్లో విరాట్ కోహ్లీ, లియాం లివింగ్‌స్టోన్‌లను పెవిలియన్ పంపాడు. అనంతరం 222 పరుగుల ఛేదనలో 99కే 4 వికెట్లు పడిన దశలో ముంబై కెప్టెన్ ఖతర్నాక్ ఇన్నింగ్స్ ఆడాడు. ఓటమి ఖాయమనుకున్న దశలో తిలక్ వర్మతో కలిసి 87 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పిన పాండ్యా 42 పరుగులు చేసి ఔటయ్యాడు. దాంతో, టీ20ల్లో 5 వేల పరుగులు పూర్తి చేసుకున్న పాండ్యా.. బౌలర్‌గా 200 వికెట్ల క్లబ్‌లో చేరి రికార్డు సృష్టించాడు. అయితే.. అతడు రాణిస్తున్నా సరే ముంబై మాత్రం ఒకే ఒక విజయంతో సరిపెట్టుకుంది. వరుస ఓటములతో అట్టడుగున నిలిచిన మాజీ ఛాంపియన్ ప్లే ఆఫ్స్ అవకాశాల్ని సంక్లిష్టం చేసుకుంది.

8
క్రాంతి KR TV
బుధవారం 09 ఏప్రిల్ 2025
సినిమా న్యూస్
epaper.krtvnews.com

# అట్లీతో అల్లు అర్జున్.. ఇట్స్ అఫీషియల్

అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఫ్యాన్స్‌కు స్పెషల్ సర్‌ప్రైజ్ వచ్చింది. స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో బన్నీ సినిమా చేయనున్నట్లు




అధికారికంగా వెల్లడైంది. సన్ పిక్చర్స్ నిర్మాణ సంస్థపై ఇది రానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ ఆయనకు విషెస్ చెప్పింది.

'పుష్ప' సినిమాతో నేషనల్ అవార్డు అందుకొని ట్రెండ్ సెట్ చేశారు అల్లు అర్జున్. దీని రెండో భాగం భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో బన్నీ తర్వాత ప్రాజెక్ట్‌పై అందరిలో ఆసక్తి నెలకొంది. హిట్ దర్శకుడు అట్లీతో ఓ సినిమా చేయనున్నట్లు ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. ఇప్పుడిదే విషయాన్ని ఖరారు చేస్తూ సన్ పిక్చర్స్ పోస్ట్ పెట్టింది. ఈ ప్రాజెక్ట్ వివరాలు పంచుకుంటూ ఓ వీడియో విడుదల చేసింది. హాలీవుడ్ తరహాలో విజువల్స్.. ఈ ప్రాజెక్ట్ ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నట్లు వీడియోలో చూపించారు. అభిమానుల ఊహలకు అందని రీతిలో ఈ సినిమా ఉండనుందని తెలిపారు. ఇందులో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించనున్నారు. దీని కోసం అట్లీ, అల్లు అర్జున్ లాస్ ఏంజెలెస్‌లోని ప్రముఖ వీఎఫ్‌ఎక్స్ సంస్థను సంప్రదించారు. హాలీవుడ్ తరహాలో విజువల్స్ ఉండనున్నట్లు తెలిపారు. వీఎఫ్‌ఎక్స్ నిపుణులు మాట్లాడుతూ.. ఇప్పటివరకూ ఇలాంటి స్క్రిప్ట్ ఇప్పటివరకూ చూడలేదన్నారు. అల్లు అర్జున్‌కు స్క్రీన్ టెస్ట్ చేసిన విజువల్స్ ఇందులో చూపించారు.

# నాకు ఇండస్ట్రీలో గర్ల్‌ఫ్రెండ్ లేదు

సినీ ఇండస్ట్రీలో తనను సపోర్ట్ చేయడానికి ఎవరూ లేరన్నారు బాలీవుడ్ హీరో కార్తిక్ ఆర్యన్ కొన్ని రోజులుగా ఈ హీరో నటి శ్రీలీలతో ప్రేమలో ఉన్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. తనకు ఇండస్ట్రీలో గర్ల్‌ఫ్రెండ్ లేదని స్పష్టంచేశారు. దీంతో ఈ కామెంట్స్ వైరల్‌గా మారాయి.



తన సినిమా కోసం కార్తిక్ రూ.50 కోట్లు పారితోషికం తీసుకున్నట్లు వస్తోన్న వార్తలపై కూడా స్పందించారు. "పరిశ్రమలో ఇంత పారితోషికం తీసుకొనే నటుడిని నేను ఒక్కడినేనా.. ఇంకా చాలామంది ఉన్నారు. వారి గురించి ఎవరూ రాయరు. నా గురించి మాత్రమే అందరూ ఇలాంటి వార్తలు రాస్తుంటారు. ఎందుకంటే.. ఇక్కడ నన్ను సపోర్ట్ చేయడానికి ఎవరూ లేరు. నాకు సినీ నేపథ్యం లేదు. నా సోదరులు, స్నేహితులు, గర్ల్‌ఫ్రెండ్ ఎవరూ ఇండస్ట్రీలో లేరు. అందుకే ఇలాంటి కథనాలు రాస్తున్నారు. వీటిని నిరూపించుకోవాల్సిన అవసరం నాకు లేదు. నిరాధారమైన వాటిని సృష్టించడానికి కొందరు ప్రజలు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. అలాంటి వార్తలను ఇష్టపడని వారి గురించి వాళ్లు ఎక్కువ రూమర్స్ సృష్టిస్తుంటారు" అని తెలిపారు.

ఇక అనురాగ్ బసు దర్శకత్వంలో కార్తిక్ ఆర్యన్ ఓ సినిమాలో నటిస్తున్నారు. ఇందులో శ్రీలీల కథానాయిక. దీని చిత్రీకరణ సమయంలోనే కార్తిక్ – శ్రీలీల మధ్య పరిచయం ఏర్పడిందని.. ప్రస్తుతం వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ బాలీవుడ్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. దీనిపై వీరిద్దరూ ఎక్కడా స్పందించలేదు.

# 'రామాయణ' సినిమాలో హనుమంతుడి పాత్ర.. స్పందించిన నటుడు

బాలీవుడ్ నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ రామాయణాన్ని రూపొందిస్తున్న సంగతి తెలిసిందే. నితేశ్ తివారీ దర్శకత్వంలో 'రామాయణ'గా ఇది రానుంది. ఇందులో ఇండస్ట్రీలోని అగ్ర నటీనటులు భాగం కానున్నారు. బాలీవుడ్ నటుడు సన్నీదేవోల్ ఇందులో హనుమంతుడిగా కనిపించనున్నారు. తాజాగా ఈ పాత్ర గురించి ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు.



"మనం ఈరోజు ఇలా ఉన్నామంటే దానికి కారణం భగవంతుడే. నేను దేవుడిని నమ్ముతాను. 'రామాయణ'లో హనుమంతుడిగా మీ ముందుకురానున్నాను. ఒక నటుడిగా నాకు ఇది సవాలుతో కూడిన పాత్ర. జాగ్రత్తలు వహించాలి. ఇలాంటి పాత్రలను నేను ఇష్టపడతాను. ఎందుకంటే ఇవి సరదాగా ఉంటాయి. నేను ఇంకా ఈ షూటింగ్‌లో పాల్గొనలేదు. కచ్చితంగా ప్రజలంతా దీన్ని చూసి ఆశ్చర్యపోతారు. అంత గొప్పగా దీన్ని రూపొందిస్తున్నారు" అని అన్నారు. ఇటీవల కూడా ఓ కార్యక్రమంలో ఈ ప్రాజెక్ట్ గురించి సన్నీదేవోల్ మాట్లాడారు. "అవతార్', 'ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్' తరహాలో రామాయణ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. చాలా పెద్ద ప్రాజెక్ట్‌గా ఇది తెరకెక్కుతుంది. అద్భుతమైన విజువల్స్‌తో ప్రేక్షకులను మరో ప్రపంచంలోకి తీసుకెళ్తారు. వీఎఫ్‌ఎక్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. కచ్చితంగా ప్రేక్షకులకు నచ్చుతుంది. అందరూ దీన్ని ఇష్టపడతారు' అని చెప్పారు.

ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి , రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ కనిపించనున్నారు. కైకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్‌సింగ్ నటించనున్నట్లు తెలుస్తోంది. ఇక దీని వీఎఫ్‌ఎక్స్ కోసం నితేశ్ తివారీ టీమ్ ఆస్కార్ విన్నింగ్ కంపెనీ డీఎన్‌ఈజీతో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. ఈ చిత్రం మొదటిభాగం 2026 దీపావళికి, రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకురానున్నాయి.

# అటు అధికారం.. ఇటు నిజం.. 'రైడ్ 2' ట్రైలర్ రిలీజ్

బాలీవుడ్ కథానాయకుడు అజయ్ దేవ్‌గణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'రైడ్ 2'. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో రాజ్ కుమార్ గుప్తా తెరకెక్కిస్తున్న ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. 2018లో విడుదలై విజయాన్ని అందుకున్న 'రైడ్'కు సీక్వెల్‌గా రూపొందుతున్న చిత్రమిది. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు . 'ఓ వైపు అధికారం.. మరోవైపు నిజం.. ఈ ప్రయాణం ఇప్పుడు మరింత పెద్దదిగా మారింది' అంటూ అజయ్ దేవ్‌గణ్ దీన్ని షేర్ చేశారు.



# ఎంత బిజీగా ఉంటే అంత ప్రశాంతంగా ఉంటా: రకుల్



తన 16 ఏళ్ల కెరీర్‌పై రకుల్ ప్రీత్ సింగ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. జీవితంలో ఎన్ని ఒడుదొడుకులు ఉన్నా ముందుకు సాగాలన్నారు. టాలీవుడ్, బాలీవుడ్ ప్రేక్షకులను అలరిస్తున్న ఈ నటి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడం కోసం ఎంతో కష్టపడినట్లు చెప్పారు.

"ఈ ఇండస్ట్రీలో జయాపజయాలు సహజం. అవి జీవితంలోనూ భాగమే. కెరీర్‌లో స్థిరపడే కొద్దీ మార్పులు వస్తాయి. ఎన్ని కష్టాలు వచ్చినా తిరిగి రెట్టింపు ఉత్సాహంతో ముందుకు సాగాలి. మనపై మనకు నమ్మకం ఉంటే ఏదైనా సాధ్యమవుతుంది. నా విషయానికొస్తే.. నేను ఎంత బిజీగా ఉంటే అంత ప్రశాంతంగా ఉంటాను. వరుస షూటింగ్ షెడ్యూల్స్ ఉన్నప్పుడు ఒత్తిడిగా అనిపించదు. షూటింగ్స్ లేనప్పుడు విరామ సమయాల్లో తీవ్ర ఒత్తిడికి గురవుతాను. ప్రతిరోజూ వర్క్‌కు వెళ్లడం, కెమెరాను ఎదుర్కోవడం నా జీవితంలో భాగమయ్యాయి. ఈ దినచర్యే నన్ను ఉన్నత స్థానానికి తీసుకువెళ్తుంది. ఎప్పటికీ ఇదే కొనసాగాలని కోరుకుంటున్నా" అని రకుల్ అన్నారు.

# షారుక్ కుమార్తెకు తల్లిగా దీపికా పదుకొణె?



హిందీ చిత్రపరిశ్రమలో హిట్ జోడీ అనిపించుకున్న నాయకానాయికల్లో షారుక్ ఖాన్ , దీపికా పదుకొణెల జంట ముందు వరుసలో ఉంటుంది. 'ఓం శాంతి ఓం', 'చెన్నై ఎక్స్‌ప్రెస్', 'పఠాన్' లాంటి ఎన్నో బ్లాక్‌బస్టర్ చిత్రాలు ఆ కాంబినేషన్‌లో వచ్చినవే. ఇప్పుడీ జోడీ ఆ మ్యాజిక్‌ను మరోసారి సృష్టించడానికి సన్నద్ధమవుతోంది. షారుక్ ఆయన కుమార్తె సుహానా ఖాన్ ప్రధాన పాత్రల్లో 'కింగ్' అనే చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకుడు. తాజాగా ఈ సినిమాలో దీపిక ఓ ప్రత్యేక పాత్రలో మెరవనున్నట్లు సమాచారం. "యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో భావోద్వేగాలు ప్రధాన కథాంశంగా ఉండనున్నాయి. త్వరలో చిత్రీకరణ ప్రారంభం కానున్న ఈ సినిమాలో సుహానాకు తల్లిగా దీపికను ఎంపిక చేసింది చిత్రబృందం. ప్రతీకార నేపథ్యంలో తీర్చిదిద్దుతున్న ఈ చిత్రంలో నటించడానికి దీపిక కూడా చాలా ఉత్సాహంగా ఉంది. ప్రస్తుతం ఈ విషయంపై ఆమెతో చర్చలు చేస్తోంది చిత్రబృందం" అని షారుక్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com